
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 05, నవంబర్ 2025 16 పేజీలు





2వ పేజీలో..

## పథకాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదు**

**పథకాల పర్యవేక్షణకు రైతు కమిటీలు**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
ఎత్తిపోతల నిర్మాణాలలో విధిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి



## ప్రాముఖ్యతను సంతరించుకున్న.. పౌర్ణమి

**కార్తీక పౌర్ణమి వేడుకలకు శివాలయాలు ముస్తాబు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
నేడు కార్తీక పౌర్ణమి వేడుకల నిర్వహణకు శివాలయాలను ముస్తాబు చేశారు. కార్తీక మాసంలో పౌర్ణమి రోజు ఎంతో పవిత్రమైంది. ఈ కార్తీక పౌర్ణమి హరి, హరులకు అత్యంత ప్రీతికరమైనది. శివునికి విష్ణువుకి ఎంతో ఇష్టమైనది కార్తీక మాసం. వారిద్దరిని కొలిస్తే మానవాళికి శుభ అనుగ్రహం కలుగుతుందని పురాణాలు పేర్కొంటున్నాయి. కార్తీక మాసంలో ప్రతిరోజు పవిత్రమైనది. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి, పౌర్ణమి రోజులు ఒకదానికంటే మరొకటి అధిక ప్రాముఖ్యత కలిగినవి. నెలరోజులు చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు కాగా పౌర్ణమి రోజు చేసే కృత్యాల ఫలితం మరొక ఎత్తుగా చెప్పవచ్చు.

**రుద్రాభిషేకాలు నిర్వహణ అభిషేకాలతో పుణ్య ఫలితాలు**

**భక్తేశ్వర వ్రతం ఆచరణ జ్వాలాతోరణం నిర్వహణ**

**నేడు కార్తీక పౌర్ణమి వేడుకలు**

కార్తీక పౌర్ణమి రోజు శివాలయాల్లో రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. ఈ అభిషేకాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సకల సంపదలు దరిచేరుతాయని భక్తుల నమ్మకం. అంతేకాకుండా మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకాలను నిర్వహిస్తారు.

2 లో..



2 లో..

## సన్నాలకు.. సున్నాలేనా?

**అడ్రస్ లేని బోనస్ నిధులు**

**అన్నదాతలకు తప్పని నిరీక్షణలు**

**కోట్లల్లో పేరుకుపోతున్న బకాయిలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త
సన్నాల సీజన్ ముగిసినా... రైతుల ఖాతాల్లో బోనస్ మాత్రం ఇంకా జమ కాలేదు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ నిధులు కాగితాలకే పరిమితమై, రైతుల చేతికి అందక నిరీక్షణల పాలవుతున్నారు.

ప్రతి ఏటా కొనుగోళ్ల పూర్తయిన తర్వాత బోనస్ పేరుతో నిధులు విడుదలవుతాయనే నమ్మకంతో రైతులు అప్పులు తీర్చుకోవడానికీ, తదుపరి పంట సీజన్‌కు సన్నద్ధం కావడానికీ ఎదురుచూస్తున్నారు. అయితే ఈసారి "బోనస్




2వ పేజీలో..

## ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు

**నలుగురికి గాయాలు**

మిర్యాలగూడ, నవంబర్ 4 ప్రభాతవార్త
ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో వరుస బస్సు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడుగులపల్లి మండలం కుక్కడం శివారులో మంగళవారం తెల్లవారుజామున చెర్రీ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు ట్రాక్టర్ ను వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో నలుగురికి గాయాలు కాగా పెను ప్రమాదం తృటి లో తప్పింది. ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలంలోని టీకియాతండాకు చెందిన నిరంజన్ వరి పొట్టు వాహనంపై డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. అదే తండాకు చెందిన కూలీలు నీల, మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ కు చెందిన

## పనులను వేగవంతం చెయ్యాలి

**ఇంజనీరింగ్ రెవెన్యూ అధికారులను ఆదేశించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ. ప్రభాతవార్త.
నవంబర్ 04
వివిధ ప్రాజెక్టుల కింద మిగిలి పోయిన భూసేకరణ పనులు,



2వ పేజీలో..

## ప్రాముఖ్యతను సంతరించుకున్న పౌర్ణమి

(మొదటి పేజీ తరువాయి..)

కోటి జన్మల పుణ్య ఫలం ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం. పౌర్ణమి రోజున కేదారేశ్వర వ్రతాలను నిర్వహిస్తారు. శుభాలు కలగాలని ఈ వ్రతాలు చేపడతారు. అంతేకాకుండా కార్తీక పౌర్ణమి రోజు సన్నిహితులకు కార్తీక పురాణ పుస్తకాలను శుభాకాంక్షలు తెలుపుతూ అందజేయడంతో పుణ్యం లభిస్తుందని నమ్మకం. మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు, కుంకుమ, పుష్పం తాంబూలాలతోపాటు కార్తీక పురాణ పుస్తకాలను దానంగా ఇస్తే మంచిదని భావిస్తారు. శివాలయాల్లో సహస్ర లింగార్చన, మహాలింగార్చన నిర్వహిస్తారు. సర్వ శుభాలు కలుగుతాయని పురాణాలు పేర్కొంటున్నాయి. వేకువజామున నది స్నానాలను ఆచరిస్తారు. నదులు అందుబాటులో లేకపోతే కాలువలు, నూతల వద్ద స్నానాలను చేసి ఫలితాలు పొందుతారు. కార్తీక పౌర్ణమి రోజు దీపారాధనకు విశేష ప్రాముఖ్యత ఉంది. శివ, విష్ణు దేవాలయాలలో దీపాలను వెలిగిస్తారు. విష్ణు ఆలయాల్లో గోపురం మీద ధ్వజస్తంభం ఎదుట తులసి కోట దగ్గర దేవుడు సన్నిధిలోను ప్రమిదల్లో ఉసిరికాయల మీద బియ్యం పిండితో చేసిన ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు. ఈ దీపాలను చక్కగా కుంకుమ పూలతో అలంకరించుకొని వెలిగిస్తారు. శివాలయాల్లో ధ్వజస్తంభం మీద నందా దీపం పేరుతో అఖండ దీపాన్ని, ఆకాశదీపం పేరుతో ఎత్తైన ప్రదేశాల్లో భరణిలతో వేలాడదీస్తారు. అంతేకాకుండా అరటి ఆకులలో దీపాలు వెలిగించి చెరువులు నదులలో విడిచిపెడతారు. ఈ విధంగా చేయడం పుణ్య ఫలితాలు వస్తాయని అష్టైశ్వర్యాలు కలుగుతాయని నమ్మకం. వైజ్ఞానిక పరంగా ఆలోచిస్తే కార్తీక దీపాలను వెలిగించడం ద్వారా వాటి నుండి వచ్చే వాయువుల వల్ల వాతావరణంలో కాలుష్యాన్ని తగ్గించి వాతావరణం శుద్ధి అవుతుందని తద్వారా ఆరోగ్యం చేకూరుతుందని ప్రజల విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజు భక్తేశ్వర వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతం మహిళలకు సౌభాగ్యం కలిగిస్తుంది. భక్తురాలి కోరికను మన్నించి వరాలిచ్చే వ్రతం అయినందున భక్తేశ్వర వ్రతం అని అంటారు. కార్తీక పౌర్ణమి కథకు ప్రాముఖ్యత ఉంది. హిందూ పురాణాల ప్రకారం పూర్వం తారకాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడు. తనకున్న అపారమైన శక్తి సామర్థ్యాలతో విశ్వాన్ని అల్లకల్లోలం చేస్తాడు. సదరు రాక్షసుడిని దేవతల సైతం ఓడించలేకపోయారు. అతనికి తారక్షకుడు, కమలాక్ష, విదున్మాలి ముగ్గురు కుమారులు ఉన్నారు. రాక్షసుడు ఆగడాలు తట్టుకోలేక దేవతలంతా శ్రీమహావిష్ణువు దగ్గరకు వెళ్లి రాక్షసుడు నుంచి మమ్మల్ని రక్షించండి అని వేడుకుంటారు. ఈ క్రమంలో శివుడికి జన్మించిన కుమారుడు మాత్రమే తారకాసురుడు అనే రాక్షసుడిని జయించగలరని శ్రీమహావిష్ణువు వారికి చెబుతాడు. ఆ సమయంలో శివుడు ధ్యానంలో ఉంటాడు. ఈ క్రమంలో శ్రీ మహా విష్ణువు మోహిని అనే అందమైన స్త్రీ రూపం ధరించి శివుడి వద్దకు వెళ్తాడు. తపస్సు చేస్తున్న శివుడు ఆమె అందానికి ముగ్ధుడై వివాహం చేసుకోవడానికి అంగీకరిస్తాడు. ఈ నేపద్యంలో వారికి కార్తికేయుడు జన్మిస్తాడు. కార్తికేయుడు తారకాసురుడనే రాక్షసుడిని ఓడిస్తాడు. కార్తికేయుడు తారకాసురుడు అనే రాక్షసుడుపై సాధించిన విజయానికి గుర్తుగా భక్తులు కార్తీక పౌర్ణమి వ్రతాన్ని ఆచరించడం ప్రారంభించారు. రాక్షస సంహారం కార్తీక మాసం పౌర్ణమి రోజు జరిగినందున త్రిపురి పూర్ణిమ అని కూడా అంటారు. ఈ అంశాలను కథలుగా చెప్పుకుంటారు. కానీ ఇందుకు ఆధారాలు లేవు. కార్తీక పౌర్ణమి రోజు జ్వాలాతోరణం కూడా నిర్వహిస్తారు. ఆలయాల ప్రధాన ద్వారాలు వద్ద ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శివాలయాలను కార్తీక పౌర్ణమి వేడుకలకు సిద్ధం చేశారు. వత్తులను వెలిగించుకుంటారు. దీపానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ శుభ ఫలితాలను పొందుతారు. జ్వాలాతోరణం కార్తీక పౌర్ణమి రోజు నిర్వహించడానికి ప్రాముఖ్యత సంతరించుకుంది. ఎగిసిపడే మంటలను జ్వాలా తోరణం అంటారు. జ్వాలాతోరణం పదం పురాణ ప్రసిద్ధమైనది. దేవతలు, రాక్షసులు అమృతం కోసం సముద్రాన్ని చిలికినప్పుడు మొదటగా ఆలాహలం ఉద్భవించింది. లోకాలను సర్వనాశనం చేసే ప్రమాదము ఉన్నందున బ్రహ్మాదులు ఈ ఉత్పాతం నుంచి రక్షించవలసిందిగా మహా శివుడిని ప్రార్థిస్తారు. వారి ప్రార్థనను మన్నించిన మహా శివుడు హాలాహలాన్ని మింగటానికి సిద్ధపడ్డాడు. హాలాహలం బయట ఉంటే ప్రమాదము జరుగుతుందని గుర్తించి మహాశివుడు హాలహలాన్ని కంఠం మధ్యమంలో నిక్షేపిస్తాడు. దృశ్యాన్ని చూసిన పార్వతి దేవి తన భర్తకు ప్రమాదము వాటిల్లుతుందని భయపడి శివునికి ప్రమాద నివారణ కోసం ప్రతి సంవత్సరం నుంచి తన భర్తతో సహా దూరి వెళతానని మొక్కుకుంది. మహాశివునికి ప్రమాదం జరగలేదు. దీంతో ప్రతి సంవత్సరం కార్తీక శుద్ధ పౌర్ణమి రోజు రాత్రి శివాలయాలలో ఎండి గడ్డితో చేసిన తోరణమును రెండు కర్ర స్తంభల మధ్య కట్టి దానికి అగ్ని ముట్టించి ఆ తోరణం జ్వాలగా వెలుగుతుంటే కింది నుండి శివపార్వతుల పల్లకిని మూడుసార్లు మోసుకువెళ్తారు. జ్వాల వలె వెలిగే ఈ తోరణాన్ని జ్వాలతోరణం అంటారు. ఇక హాలాహలం శివుడి కంఠం మధ్య లో ఉండటంతో మంట రావడం బయలుదేరింది. ఈ క్రమంలో మంటను అదుపు చేయటానికి శివునికి నిరంతరం గంగా జలాన్ని అభిషేకిస్తుంటారు. ఈ క్రమంలో శివుడు అభిషేక ప్రియుడుగా అయ్యారు. అందుకే పరమేశ్వరుడికి ఎక్కువగా అభిషేకాలు చేస్తుంటారు.

## పథకాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి..)

కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తేల్చిచెప్పారు. నాణ్యతా ప్రమాణాల అంశంలో ఎట్టి పరిస్థితు ల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. నాణ్యతా లోపించిందని తెలిస్తే ఉపేక్షిం చేది లేదని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.రైతాంగాం కళ్ళలో వెలుగులు నింపడంతో పాటు హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గలను సస్యశ్యామలం చేయడానికే ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మొదలు పెట్టమన్నారు. అటువంటి నిర్మాణంలో నాణ్యత లోపించిందని తేలితే సహించేది లేదని ఆయన అధికారులకు,ఏజెన్సీ లకు అల్టిమేటం జారీ చేశారు.హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాలలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాలపై మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్,ఇ.ఎన్.సి లు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబు లతో పాటు హుజుర్నగర్ కోదాడ నియోజకవర్గల కు చెందిన ప్రజాప్రతినిధులు,నీటిపారుదల శాఖాధికారులు పాల్గొన్నారు. హుజుర్నగర్ నియోజకవర్గ పరిధి లోని మహాత్మాగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకంతో పాటు జవహర్ జానపహాడ్ బ్రాంచ్ కెనాల్,బెట్టే తండా, నక్కగూడెం, రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకాల పురోగతి తో పాటు,హుజుర్నగర్ లో నిర్మిస్తున్న నీటిపారుదల శాఖా కార్యాలయ భవన పురోగతిపై ఆయన సమీక్షించారు. అంతే గాకుండా కోదాడ నియోజకవర్గ పరిధిలోని రెడ్లకుంట, రాజీవ్ శాంతినగర్,ఆర్9,మోతే ఎత్తిపోతల పథకాలతో పాటు కోదాడ లో నిర్మి స్తున్న నీటిపారుదల శాఖా కార్యాలయ భవన నిర్మాణం పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్దేశిత ఆయకట్టు కుబనుకుని ఉన్న భూములు సేద్యంలోకి వస్తాయని భావిస్తే ఎత్తిపోతల పథకాల సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. మైనర్ మార్పులతో ఆదనపు ఆయకట్టు సేద్యం లోకి వచ్చిందుకు అయ్యే అదనపు నిధులను మంజూరు చేయిస్తానని ఆయన వెల్లడించారు.ఎత్తిపోతల పథకాల నిర్మాణాల నిమిత్తం ప్రభుత్వం భూసేకరణ నిర్వహించి రైతులకు నగదు చెల్లింపులు జరిపిన భూములను సత్వరమే అధికారులు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. పంటకు పంటకు మధ్యలో ఉండే సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.ఎత్తిపోతల పథకాల నిర్మాణాల పై ఆయకట్టు రైతాంగం పెంచుకున్న ఆశలు నెరవేరాలి అంటే నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకాల పర్యవేక్షణకు రైతు కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు పదిమంది సభ్యులు కమిటీలో ఉండేలా పర్యవేక్షణ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు.

## ట్రాక్టర్‌ను డీ కొట్టిన ట్రావెల్స్ బస్సు

(మొదటి పేజీ తరువాయి..)

నిరంజన్, కల్లేపల్లి గ్రామానికి చెందిన రమేష్, సౌజన్య లతో కలిసి మాడుగుల పల్లి మండలం తోపుచర్ల నుండి వరిపొట్టు తీసుకొచ్చేందుకు బయలుదేరారు. ఈ క్రమంలో కావలి నుండి హైదరాబాదు వెళుతున్న బస్సు కుక్కడం సమీపంలో ట్రాక్టర్ను వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో ట్రాక్టర్ పల్టీ కొట్టగా అందులోని కూలీలు డివైడర్ లపై పడి గాయాలపాలయ్యారు.

బస్సు ముందు భాగం ధ్వంసం అయిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు 45 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బస్సులోని ప్రయాణికులను సురక్షితంగా వేరే బస్సులో గమ్యస్థానానికి పంపించారు. ప్రమాదానికి కారణమైన బస్సును పోలీస్ స్టేషన్కు తరలించి, బాధితుడు రమేష్ ఫిర్యాదు మేరకు బస్సును నిరక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ వంగపాటి బాల అంకయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సు ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో అంత ఊపిరి పీల్చుకున్నారు.

## సన్నాలకు సున్నా లేనా..!

(మొదటి పేజీ తరువాయి..)

నిధులు ఎక్కడ?“ అన్న ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు.మిల్లర్లకు చెల్లింపులు, కొనుగోలు కేంద్రాల బకాయిలు, ట్రాన్స్ ఫోర్ట్ చార్జీలతో పాటు కోట్లల్లో బకాయిలు పేరుకుపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ, పౌర సరఫరా శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.మా చెమటతో పండిన ధాన్యానికి మళ్లీ నిరీక్షణలే ఫలితమా?” అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పేరుకపోయిన బోనస్ బకాయిలు ఇవే:**

నల్లగొండ జిల్లాలో 2551మంది రైతుల వద్ద సుమారుగా 17వేల 835 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యాన్నికొనుగోలు చేసినందుకు రైతుల ఖాతాలో 8.91 కోట్ల రూపాయలు జచేయాల్సింది ఉంది. అదే సూర్యాపేట జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలనుఏర్పాటు చేస్తే అందులో 75 కొనుగోలు కేంద్రాలను సన్న ధాన్యం కొనుగోలునిర్వాణకు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల ద్వారా 7266 మంది రైతులుదగ్గర సుమారుగా 50వేల854 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదుచేశారు.ఇందుకు గానురైతులకు 25.17 కోట్ల రూపాయలు బోనస్ చెల్లించాల్సి ఉంది. అదేయాదాద్రి భువనగిరి జిల్లాలో 367 మంది రైతులు నుంచి 1291.680మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. ఇందుకుగాను 64లక్షల,58వేల400రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉంది. వాస్తవ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జూన్ 5న ధాన్యం కొనుగోళ్ళు ముగిసినాయి.రైతు చెమట చుక్కలతో పండిన సన్నాలకు బోనస్ రూపంలో రావలసిన నిధులు ‘సున్నా’గా మారాయి. సర్కారు బోనస్ ప్రకటించి నెలలు గడిచినా, రైతుల ఖాతాల్లో రూపాయి కూడా జమ కాలేదు. అడ్రస్ లేని నిధులు, బాధతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

**ప్రభుత్వ హామీ.. కానీ వాస్తవం వేరే..**

సన్నాల సీజన్‌లో ప్రభుత్వ కొనుగోళ్లు పూర్తవగా, రైతులు బోనస్ కోసం ఎదురుచూస్తున్నారు.గత సీజన్‌లో క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించిన ప్రభుత్వం ఈసారి కూడా అదే రేటు కొనసాగిస్తామని చెప్పినా, నిధులు విడుదల కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం పూర్తయినా, ధాన్యం మిల్లులకు తరలించినా, రైతుల పేర్లకు సంబంధించిన బిల్లులు చెల్లింపుల్లో ఇరుక్కుపోయాయి. పేమెంట్ ప్రాసెసింగ్‌లో ఉందనే సమాధానమే వారికి వస్తోంది.

**మా చెమటకు గౌరవం దక్కాలని రైతుల ఆవేదన...**

కొత్త పంట సీజన్ దగ్గరపడుతుండగా, పాత బకాయిలు తీరకపోవడం వల్ల రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయలేకపోతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన సంఘీ బాలక్రిష్ణ, వంగాల గ్రామానికి చెందిన గాయ వేణుగోపాల్ రెడ్డి మట్లాడుతూ బోనస్ డబ్బు వస్తుందని నమ్మి అప్పు తీసుకుని సాగు చేశాం. కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రాలేదు. అధికారులు మాటలకే పరిమితం అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 73 మండలాలు మండలాల్లోనూ కొనసాగుతోంది.

**త్వరలోనే విడుదల ...**

సన్నాలకు సంబంధించిన బోనస్ నిధులు త్వరలోనే విడుదల అవుతాయని జిల్లా సివిల్ సప్లైస్ సంస్థాధికారులు స్పష్టం చేస్తున్న అన్నదాతల్లో నమ్మకం కలగడం లేదు.సెంట్రల్ వెరిఫికేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే బోనస్ నిధులు జమ చేస్తాం, సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం జరిగిందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.అయితే రైతు సంఘాలు మాత్రం దీనిని సర్కారు నిరక్ష్యంగా అభివర్ణిస్తున్నాయి.“సర్కారు వ్యవస్థకు ప్రాధాన్యం ఎక్కువ, రైతుకు ప్రాధాన్యం తక్కువ” అని విమర్శిస్తున్నారు.

**ప్రభుత్వం చొరవ చూపకుంటే పంటలపై ప్రభావం...**

ఈ ఆలస్యం కారణంగా రాబోయే యాసంగి సీజన్‌కు రైతులు పెట్టుబడులు లేకుండా ఎదుర్కొంటున్నారు. కొంతమంది బ్యాంకు రుణాలు తీసుకోవడానికీ వెనుకంజ వేస్తున్నారు.దీంతో రాబోయే పంట ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రైతు సంఘాల నేతల హెచ్చరిక..బోనస్ నిధులు వెంటనే విడుదల చేయకపోతే, మేము జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి దుదిపాల విజయ్ పాల్ రెడ్డి హెచ్చరించారు.రైతులు చెప్పినట్టు గా రైతు చెమటను సర్కారు సున్నాగా చూడకూడదని, రైతు నిలబడకపోతే దేశం నిలబడదని అయన ఆవేదన వ్యక్తం చేశారు.

## పనులను వేగవంతం చెయ్యాలి

(మొదటి పేజీ తరువాయి..)

పునరావాస కాలనీల పనులను వేగవంతం చెయ్యాలని ఇంజనీరింగ్ రెవెన్యూ అధికారులను ఆదేశించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె తన చాంబర్లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద బ్యాలెన్సిం రిజర్వాయర్లు, ఎత్తిపోత పథకాల కింద భూసేకరణ, పునరావస పనులపై సమీక్ష నిర్వహించారు. ఎత్తిపోతల పథకాల కింద భూసేకరణ, అవార్డుల జారీ, అటవీ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం, చెల్లింపులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, ఆయా ప్రాజెక్టుల ఇంజనీర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు

# బీబీనగర్ చెరువులో దూకి ఆత్మహత్య పాల్పడిన యువకుడు

### వరుస ఆత్మహత్యలతో బెంబేలెత్తుతున్న పట్టణ వాసులు
### ఆత్మహత్యలకు అడ్డగా మారిన బీబీనగర్ పెద్ద చెరువు
### నిఘా ఏర్పాటు,రక్షణ చర్యలు చేపట్టాలి



**బీబీనగర్, నవంబర్ 4 ప్రభాతవార్త:** అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బీబీనగర్ పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో చోటుచేసుకుంది. సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ బల్కంపేట కు చెందిన బైరి జగన్(38) గత కొద్దిరోజులుగా వ్యాపారంలో నష్టాలు వచ్చి చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఈనెల 2వ తేదీన బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడగా సోమవారం సాయంత్రం శవమై తేలాడు. ఈ మేరకు అతని భార్య బైరి పూర్ణిమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా బీబీనగర్ పెద్ద చెరువు ఆత్మహత్యలకు నిలయంగా మారిందని పట్టణవాసులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి బీబీనగర్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు అందరినీ కలవరపెడుతున్నాయి. రామంతపూర్ లో నివాసముంటున్న హనుమకొండ జిల్లా రాంనగర్ కు చెందిన బ్యాంకు మేనేజర్ బర్ల సురేందర్ సెప్టెంబర్ నెలలో చావు పిలుస్తుంది అంటూ ఆత్మహత్య పాల్పడిన ఘటన మరువక ముందే అక్టోబర్ 9న అమ్మా నన్ను క్షమించు అంటూ ఉప్పల్ విజయపురి కాలనీ కి చెందిన రేవల్లి రాజు బీబీనగర్ పెద్ద చెరువులో ఆత్మహత్యకు పాల్పడ్డారు. వరుస ఘటనలు మరవకముందే సోమవారం బైరి జగన్ చెరువులో శవమై తేలడం పట్టణ వాసుల్లో మరింత కలవరం రేకెత్తించింది. వలన ఘటనలతో బీబీనగర్ పెద్ద చెరువు ఆత్మహత్యలకు అడ్డంగా మారడం పట్ల మండల వ్యాప్తంగా చర్చగా మారింది. వరుసగా జరుగుతున్న ఆత్మహత్యల నేపథ్యంలో పట్టణ కేంద్రానికి చెందిన యువ నాయకుడు టైగర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ ఒక అడుగు ముందుకు వేసి ఆత్మహత్యల నివారించే దిశగా అవగాహన కల్పించే విధంగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాల క్రితం చెరువు లోతు తెలవక కొంతమంది చెరువులో పడి మృతి చెందిన సంఘటన నేపథ్యంలో కూడా పంజాల సురేష్ గౌడ్ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. పంజాల సురేష్ గౌడ్ చేస్తున్న మంచి పనులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా వరుసగా జరుగుతున్న ఘటనలు నేపథ్యంలో నిఘా ఏర్పాటుతోపాటు రక్షణ కవచాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేరాలు-దారుణాలు

# వ్యక్తి ఆత్మహత్య

**రాజాపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన తరిగొప్పుల తిరుపతి (46) ఆర్థిక ఇబ్బందులు కుటుంబ ంలో నెలకొన్న సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈనెల 2వ, తేదీన లారీ డ్రైవర్ అయిన తరిగొప్పుల తిరుపతి పురుగుల మందు తాగి అనారోగ్యానికి గురి కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న తిరుపతి 3వ, తేదీన మృతి చెందగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వివాహిత అదృశ్యం...

### కేసు నమోదు



**చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త :** గత ఐదు రోజులుగా తన భార్య కనిపించడం లేదంటూ చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన వివాహిత (మంకాల రేణుక) గత నెల 31వ తేదీ సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్ళింది. రాత్రైన తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆమె కోసం వెతికారు. అయినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో సమాచారం తెలుసుకోవాలని రేణుక భర్త బుచ్చయ్య చిట్యాల పోలీస్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జిన్నింగ్ మిల్లుల యజమానులు సమ్మెకు వెళ్లకుండా పత్తి కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ .ప్రభాతవార్త. నవంబర్0 4మంగళవారం జిల్లా కలెక్టర్ మార్కెటింగ్ సిసిఐ అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లులో యజమానులతో తన చాంబర్లో సమావేశం నిర్వహించారు. పత్తి కొనుగోలులో సిసిఐ తీసుకువచ్చిన ఎల్ 1,2 నిబంధనలు, తేమశాతం, తదితర సమస్యలతో తాము పత్తిని కొనుగోలు చేయలేమని పేర్కొంటూ జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యజమానులు ఈ నెల 6 నుండి సమ్మె దిశగా వెళ్లేందుకు జిల్లా కలెక్టర్ కు ఇదివరకే నోటీసు అందజేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై మంగళవారం జిల్లా కలెక్టర్ మార్కెటింగ్, సిసిఐ అధికారులతో పాటు, జిన్నింగ్ మిల్లుల యాజమానులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. పత్తి కొనుగోలులో జిన్నింగ్ మిల్లులకు ఉన్న సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎల్ 1,2,ఎల్ 3 నిబంధన లేకుండా చూడాలని,తేమశాతంలో సడలింపు ఇవ్వాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు పూర్తిగా సిసిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్నందున నిబంధనల సడలింపులు తన పరిధిలో లేదని తెలిపారు. అయితే మూడు, నాలుగు రోజుల్లో ఎల్ 1,ఎల్ 2 తో పాటు, జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులు ప్రారంభమవుతాయని, అప్పటివరకు సమ్మెకు వెళ్లకుండా పత్తి రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పత్తిని కొనుగోలు చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె సి సి ఐ సీఎం డి తో ఫోన్ ద్వారా మాట్లాడారు. జిన్నింగ్ మిల్లుల యజమానుల సమస్యలన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని, సమ్మెకు వెళ్లకుండా పత్తిని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి జిన్నింగ్ మిల్లుల యజమానులు అంగీకరించారు.పత్తి రైతులు సరైన తేమ శాతంతో జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకువచ్చేలా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మిల్లులకు పంపించే విధంగా చూడాలని ఆమె జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ ఏడి చాయాదేవి, సిసిఐ అధికారి నింజే, జిన్నింగ్ మిల్లుల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి ,జిన్నింగ్ మిల్లుల యజమానులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు

# అయ్యప్ప దీక్షపరులకు అన్నదానం చేసిన ముస్లిం సోదరుడు



**పెద్ద అడిశర్లపల్లి 04,నవంబర్ ప్రభాతవార్తా:** నియమ నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష.. మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుంది. మండల కాలం 41 రోజుల పాటు దీక్షలో ఉన్న భక్తులకు మండలంలోని అంగడిపేట సన్నిధానంలో అయ్యప్ప మండల దీక్ష చేపట్టిన స్వాములకు అంగడిపేటకు చెందిన ఎండి జహంగీర్ అన్నదానం చేశారు. గత కొంతకాలంగా కులమతాలకు భిన్నంగా ప్రతి ఏడు అయ్యప్ప స్వాములకు ఒక్కరోజు బిక్ష ఏర్పాటు చేసి హిందూ ముస్లిం ఒకటే అనే భావాన్ని సమాజానికి చాటిచెప్పుతున్నాడు. మంగళవారం అంగడిపేట అయ్యప్ప సన్నిధిలో 100 మంది స్వాములకు ఒక్కరోజు బిక్ష ఏర్పాట్లు చేయడం జరిగింది. సందర్భంగా స్వాములు ఎండి జహంగీర్ ను సన్మానించి అయ్యప్ప ఆశీస్సులు ఎల్లప్పుడూ కలిగి ఉండాలని ఆశీర్వదించారు, ప్రతి యేటా ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో గురు స్వాములు బైరా యాదగిరి స్వామి, కుక్కల గోవర్ధన్ రెడ్డిస్వామి, అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డిస్వామి, స్వాములు బొల్లా సత్యనారాయణ, యాదయ్య,ధర్మపురం శ్రీను, చిరు మల్లయ్య, కృష్ణారెడ్డి,పిల్లి రామయ్య పాల్గొన్నారు.

# ఘనంగా డివైఎఫ్ఐ 46 ఆవిర్భావ దినోత్సవం

### భగత్ సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పూలమాలవేసి నివాళులర్పించి జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

**నల్గొండ. ప్రభాతవార్త. నవంబర్0 4** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పూలమాలవేసి నివాళులర్పించారు డివైఎఫ్ఐ జెండాని జిల్లా అధ్యక్షులు రవి నాయక్ ఆవిష్కరించారు అనంతరం సుభాష్ విగ్రహం నుండి క్లాక్ టవర్ ఎన్జీ కాలేజ్ మీదుగా శివాజీ నగర్ వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రవి నాయక్ మల్లం మహేష్ లు మాట్లాడుతూ డివైఎఫ్ఐ దేశంలో అతిపెద్ద యువజన సంఘం ఉంది అందరికీ విద్య ఉపాధి అవకాశాల కోసం డివైఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యారు. రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతుంది . ఒకవైపు కొత్త ఉద్యోగాలు రావడం లేదు మరోవైపు ఉన్న ఉద్యోగాలు ఊడిపోవడం జరుగుతుంది యువత ఉద్యోగాలు లేకపోవడంతో చెడు మార్గం పట్టే అవకాశం ఉందన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటిని భర్తీ చేయాలన్నారు. డివైఎఫ్ఐ నల్గొండ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ అరికట్టాలని 10 రోజులపాటు సైకిల్ యాత్ర నిర్వహించిందన్నారు డివైఎఫ్ఐ యువతని చైతన్యం చేస్తూ మంచి మార్గంలో పయనించే విధంగా కృషి చేస్తుంది. యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల డివైఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ అక్రమ్,కట్ట లింగస్వామి, బాబు, జిల్లా కమిటీ సభ్యులు పాలాది కార్తీక్, పోకల శశిధర్, అంజి, ఆశీర్వాదం,రమేష్, సుకుమార్, నాగేశ్వర్ రావు, రాజేష్, గోపికృష్ణ, షరీఫ్, రఘువరన్,బాలరాజు, రాంబాబు, వేణు.. తదితరులు పాల్గొన్నారు



# మండలం లో భారీ వర్షం భయాందోళన లో రైతాంగం

**మునగాల, నవంబర్ 4, ప్రభాతవార్త**

:మునగాల మండలంలో మంగళవారం భారీ వర్షం కారణంగా మండల రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకెళ్తే నిన్నటి వరకు మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పొలాల రైతులు ఇప్పుడిప్పుడే కోతలకు





సిద్ధమవుతున్న తరుణంలో తిరిగి అకాల వర్షం రావడంతో మండల రైతులు భయాందోళన గురవుతున్నారు. ఆరుగాలం శ్రమించిన శ్రమ పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావో అని కలత చెందుతున్నారు. నారు నుంచి మొదలు కోత దాంక పలు రకాల ఇబ్బందులు అధిగమిస్తూ చేసిన వరి పంటకు చివరకు వాతావరణ ప్రభావం రైతుల పై తీవ్రంగా పడిందని వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, రైతులు తెలుపుతున్నారు .ఇప్పటి వరకు ఎకరాకు సుమారు 30 నుండి 35 వేల పెట్టుబడి పెట్టిన రైతులు వర్షాల కారణంగా కోతలు కోయలేని పరిస్థితి నెలకొందని పలువురు రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కారణంగా పంట పొలాలపై వరద ప్రభావం తగ్గపోవడంతో రైతులు వ్యవసాయ పనులు ముందుకు పోక ఆవేదన గురవుతున్నారు. ముకుందాపురం, ఆకుపాముల , నారాయణ గూడెం, కలకోవ, గణపవరం ,తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి, తాడువాయి,



వెంకట్రాంపురం, నేలమర్రి, విజయరామపురం, మునగాల తదితర గ్రామాల్లో పంట పొలాలు దెబ్బతిన్నట్లు రైతులు తెలుపుతున్నారు.ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట నష్టం పై సర్వే చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాలను నివారించాలి: సి.ఐ.

**హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్04**

, ప్రభాతవార్త : నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ని గుర్తించి నివారణే లక్ష్యంగా అనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సి.ఐ చరమందరాజు అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో ద్విచక్ర , ఆటో ,లారీ, బస్సు డ్రైవర్లు కు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సంధర్భంగా సి ఐ మాట్లాడుతూ అధికంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలని గుర్తించి సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్ లు , హై మాస్క్ లైటింగ్ , రేడియం స్టిక్కర్ల ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం సాధ్యం అవుతుందన్నారు. అనుబంధ





శాఖల అధికారులు , ప్రజల భాగస్వామ్యంతో కమిటీ ఏర్పాటు చేసి తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ జంక్షన్లను గుర్తించి ప్రణాళికలు తయారు చేసుకుని ఇంజనీర్ల సహకారంతో నివారణా చర్యలు చేపట్టాలని అన్నారు.రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. లైసెన్స్ లేకుండా , మద్యం సేవించి మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. ఈ సమా వేశంలో ఇంచార్జి ఎంపిడి వో లావణ్య , ఎస్ ఐ మోహన్ బాబు , ఆర్ అండ్ బి ఏ ఈ కిరణ్ , నేషనల్ హైవే 164 ఏ ఈ నవీన్ , లారీ ట్రాన్స్ పోర్ట్ యజమానులు ,లారీ, ఆటో డ్రైవర్లు , కార్మిక సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు .

## కార్తీక పౌర్ణమి వేడుకలు

**మునగాల ,నవంబర్ 4, ప్రభాతవార్త**

:మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో పూజా కార్యక్రమం తో పాటు సాయంత్రం దీపారాధన ఏర్పాటు చేస్తున్నామన్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో ఆలయం లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్తిక మాసంలో పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసే ప్రత్యేక పూజా కార్యక్రమాల లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలు సీజ్..

**.హాలియా, ప్రభాతవార్త నవంబర్ 4**




ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ ఐ సాయి ప్రశాంత్ హెచ్చరించారు. మంగళవారం హాలియా పట్టణం లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పరిమితికి మించి కూలీలను తీసుకువెళుతున్న ఆటోలను నిలిపివేసి డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి 4 ఆటోలను సీజ్ చేశారు. ప్రయాణికులను సామర్ధ్యానికి మించి ఎక్కించడం ప్రమాదానికి కారణం అవుతుంధని,అత్యాశతో నియమాలు అతిక్రమస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించి ప్రయాణికులను తరలిస్తే ఆటోలు సీజ్ చేస్తున్నట్లు ఎస్ ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.

## కార్తీక పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు

**నడిగూడెం, నవంబర్ 4, ప్రభాతవార్త**

:నేడు మండలంలో పలు ఆలయాలలో కార్తీక పౌర్ణమి వేడుకల నిర్వహణకు నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నడిగూడెం, రామాపురం, సిరిపురం, శ్రీరంగాపురం, రత్నవరం తదితర గ్రామాలలో పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించనున్నారు. భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. జ్వాలా తోరణం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. శివ నామస్మరణతో ఆలయాలు మారుమోగానున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి,ఒకరికి తీవ్ర గాయాలు



**కోదాడ, నవంబర్ 04, ప్రభాతవార్త :**

ముత్యాల బ్రాంచ్ కెనాల్ సబ్ కెనాల్ అయినా గుడిబండ కాలువలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్ కు చెందిన శ్రీరాములు తిరపయ్య (25) స ఆవుల వీరబాబు ఇద్దరూ కలిసి గొర్లు మేపటానికి గుడిబండ కాలువ వైపు వెళ్లారు. కాలువ డ్రాపుల వద్ద గొర్లు నీళ్లలో పడగా అది గమనించిన తిరపయ్య, వీరబాబులు గొర్రెలను కాపాడదామని నీళ్లలోకి దిగగా ప్రమాదవశాస్తూ నీళ్లలో పడి తిరపయ్య అక్కడికక్కడే మృతి చెందగా వీరబాబు నీళ్లలో కొట్టుకుంటుంటే గమనించిన కొందరు బయటికి తీసి స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రెస్క్యూ టీం వారు సంఘటన స్థలానికి చేరుకొని తిరపయ్య మృతదేహాన్ని బయటికి తీశారు.

కోదాడ వార్త



## సమస్యల పరిష్కారానికి నిరసన దీక్ష



**నడిగూడెం, నవంబర్ 4, ప్రభాతవార్త,**

:పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 7న చలో హైదరాబాద్ కార్యక్ర మం నిర్వహిం చడంతోపాటు నిరసన దీక్ష చేపడుతు న్నందున అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని విజయవం తం చేయాలని టి ఎస్ జిఆర్ఈఏ నాయ కులు కోరారు. ఈ మేరకు మంగళవారం నడిగూడెంలో పోస్టర్లను ఆవిష్కరించారు. నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగు లో ఉన్న ఐదు డిఏలు ఇవ్వాలని, 2004 మార్చి నుండి నేటి వరకు పెండింగ్లో ఉన్న పెన్షనర్ల బెనిఫిట్స్ మంజూరు చేయాలని పిఆర్సి అమలు చేయాలని దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష చేపడుతున్నందున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఖలీల్ అహ్మద్, ఇబ్రహీం, అప్పారెడ్డి, అంజయ్య, అనంత రాములు, నరసింహారావు, సైదులు, వెంకటరెడ్డి, బాలాజీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



**నడిగూడెం, నవంబర్ 4, ప్రభాతవార్త :**

నడిగూడెం శ్రీ శిరిడి సాయిబాబా మందిరం 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అఖండ సాయి నామ సంకీర్తన 24 గంటల పాటు సాయి సంకీర్తన కార్యక్రమం ప్రారంభించారు.బుధవారం ఉదయం 7 గంటల వరకు మందిర ప్రాంగణం సాయి నామస్మరణతో భక్తులతో ప్రత్యేక సాయి సత్సంగం కార్యక్రమాలు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఏకాహం కార్యక్రమ నిర్వహణ కోసం దాతృత్వం చాటుకున్న సారెడ్డి వీరారెడ్డి ,స్వేచ్ఛ దంపతులను కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో సాయి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం ఎం.వి.రమణారావు మహేష్ మందిర పూజారి రాజశేఖర్ శర్మ బాలాజీ నాయక్ డి శ్రీనివాసరావు అప్పారావు వందనపు సూర్యప్రకాశరావు చిల్లంచర్ల సత్యనారాయణ కృష్ణయ్య విజయ రామారావు విజయ ఉషారాణి భక్తులు పాల్గొన్నారు.

## సిబ్బంది పై దాడి సరికాదు

**నడిగూడెం, నవంబర్ 4, ప్రభాతవార్త :**

విధి నిర్వహణలో ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బందిపై నడిగూడెంకు చెందిన పలువురు దాడి చేయడం సరైనది కాదని, విధులను ఆటంక పరచడమే అవుతుందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధి కుక్కల నివారణ లో భాగంగా విధులను నిర్వహిస్తున్న సిబ్బందిపై దాడికి పాల్పడటం సరైంది కాదన్నారు. చాలీచాలని వేతనాలతో విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామంలో సమస్యల పరిష్కారానికి తోడ్పడుతున్న సిబ్బందిపై దాడి చేయడం అన్యాయం అన్నారు. అధికారుల ఆదేశాల మేరకు వీధి కుక్కల నివారణ చర్యల్లో భాగంగా సిబ్బంది విధుల్లో పాల్గొన్నారని అన్నారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు అధికారులకు వినతి పత్రాలు అందజేశామన్నారు.

## యాదవ హక్కులపోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా రమేష్

నాంపల్లి,4నవంబర్,ప్రభాతవార్త:



యాదవ హక్కులపోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నాంపల్లి మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ రమేష్ ఎన్నికయ్యారు. ఈ నెల 2వ తేదీన హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మేకల రాములు నియామకపత్రం అందజేసినట్లు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షుడు మేకల రాములు, రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్, జిల్లా అధ్యక్షుడు నేతల ఆంజనేయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి



నాంపల్లి,4నవంబర్,ప్రభాతవార్త:

మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో మూల గుట్టవద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రోడ్డు కాంట్రాక్టర్ అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు స్థానిక డిప్యూటి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అనుమతలు లేకుండా మట్టిని తరలిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం డిప్యూటి తహసీల్దార్ వెంకన్నకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చినవారిలో లింగస్వామి, అనిల్, రాజ్, మహేష్, గణేష్;బచ్చనబోయిన వెంకటయ్య, నాగరాజు, లింగయ్య, శంకర్, నగేష్, సాయికిరణ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పాత గుట్ట రోడ్డు విస్తీర్ణ పనులను పర్యవేక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.

యాదగిరిగుట్ట నవంబర్ 4, ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట నుంచి పాతగుట్ట వరకు రోడ్ విస్తీర్ణం పనులు జరుగుచునవి. ఈ రోడ్ పనులు ఎలా జరుగుతుంది ఎమ్మన్న ఇల్లులు, స్థలాలు పోయేవారు వున్నారా అనే దాని పైన వారు ఆరతీసి కనుకున్నారు. ఈ విస్తీర్ణ పనులను వేగవంతం చేయాలని, పనులను సోమవారం నుండి మొదలు పెట్టుటకు కాంట్రాక్టర్స్ కి ఆదేశాలు ఇవ్వడం



జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం లింగస్వామి, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలక ఆంజనేయ స్వామికి ఆకు పూజ

యాదగిరిగుట్ట, నవంబర్ 04, ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపా లకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి ఆకు పూజను నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారా యణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేధ్యంగా సమర్పించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ



ప్రసాదాలను అందజేశారు. స్వామికి నిత్య రబడ్డీ లో భాగంగా మంగళవారం నాడు రూ. 20, 05,021. ఇరవై లక్షల ఐదు వేల ఇరవై ఒక్క రూపాయి, ఆదాయం వచ్చినట్టు దేవస్థానం వారు అన్నారు.

## పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన... డి ఎం హెచ్ ఓ



నిడమనూరు ప్రభాతవార్త నవంబర్4

నిడమనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డి ఎం హెచ్ ఓ పి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పటల్ లోని సిబ్బంది అందరు హాజరుకావాలని తెలిపారు. ప్రాథమిక కేంద్రంలో ఉన్న అన్ని రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ల్యాబ్, ఫార్మసీ స్టోర్, ల్యాబ్ రూమ్ పరిశీలించారు. వారి వెంట ద్వీ బీలీబీవీ డాక్టర్. రవి, డాక్టర్ గీతావాణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ లీవీ డాక్టర్ కె.వి అరవింద్, డాక్టర్ రమ్య, సి హెచ్ ఓ రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ . కృష్ణయ్య. సూపర్వైజర్ స్టెల్లా, నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, ఫార్మసిస్ట్ సుధాకర్ సిబ్బంది ఉన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలిద్దాం



నిడమనూరు ప్రభాతవా నవంబర్4

బాల్య వివాహాలరహిత మండలంగా మార్చేందుకు సిబ్బంది కృషి చేయాలని మంగళవారం సిడిపిఓ రామావత్ శాంతి అన్నారు. నిడమనూరు మోడల్ స్కూల్, ఎర్రబెల్లి హైస్కూల్లో కిషోర బాలికల బాల్యవివాహాలు బాలికల అక్రమ రవాణా చైల్డ్‌అభ్యుసెస్ స్కూల్ డ్రాప్ ఔట్స్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. బాల్యవివాహాలు వల్ల కలిగే నష్టాల గురించి వివరంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సిడిపిఓ సువర్ణ, సూపర్వైజర్లు సైదా బేగం, ఫరీదా బేగం, మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, సంధ్య, పద్మావతి, స్వాతి, అంగన్వాడి టీచర్ లు రాజేశ్వరి, అలివేలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో సిపిఎం భారీ నిరసన ప్రదర్శన

### సామినేని హంతకులను కాపాడే రీతిలో పోలీసుల విచారణ

ఖమ్మం నవంబర్ 4, ప్రభాత వార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని హత్యల పరంపర కేవలం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలోనే ఎందుకు కొనసాగుతోందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన సామినేని రామారావు హత్య జరిగి ఐదురోజులు అవుతున్నా నిందితులను తేల్చటంలో పోలీసుశాఖ, సీపీ నిరక్ష ్యం వహిస్తున్నాడని ధ్వజమెత్తారు. హంతకులను కాపాడే రీతిలో విచారణ సాగుతోందని ఆరోపించారు. నిందితులను వదిలి బాధితులను ఇబ్బంది పెట్టే రీతిలో ఎంక్వైరీ ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా, న్యాయబద్ధంగా విచారణ సాగకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రామారావు హత్యకేసు విచారణ సాగుతున్న తీరుకు నిరసనగా సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ, ఖమ్మం రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు.

స్థానిక పాతబస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్డుమీదుగా జడ్పీ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యాదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మన్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్తో కలిసి పోతినేని సుదర్శన్ రావు మాట్లాడారు. ఓ మంచి విప్లవకారుడైన రామారావును అక్టోబర్ 31వ తేదీన హత్యచేశారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో కొనసాగుతున్న హత్యల పరంపరలో భాగంగా కాంగ్రెస్ గూండాలు కుట్ర పన్ని హత్యచేశారన్నారు. ఈ హత్య జరిగె ఇప్పటికీ ఐదురోజులు అవుతోందని, ఘటన చోటుచేసుకోగానే పోలీసు క్లూస్ టీంలు, డాగ్ స్క్వాడ్లు: వచ్చాయని, సీపీ సునీల్ దత్ వచ్చి కేసును వెంటనే ఛేదిస్తామన్నారు. ఈ కేసు విషయంలో పోలీసుశాఖ వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గంగా ఉందని విమర్శించారు.




## పోటీ పరీక్షలలో పోటీ ఎక్కువ ఉన్నా,సాధించడం సులువే




హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 4:

పోటీ పరీక్షలలో పోటీ ఎక్కువ ఉన్నా,సాధించడం సులువేనని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వాడాల రాములు అన్నారు. మంగళకారం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్య మరియు ఉద్యోగ పోటీ పరీక్షలపై అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అత్యున్నతస్తాయి అధికారి నుండి అటెండర్ వరకు ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలల నుండి మరియు పేదరికం నుంచి వచ్చినవారేనని ఒక లక్ష్యాన్ని పెట్టుకుంటే వదలకుండా చివరివరకు పట్టువదలకుండా చదివితే విజయం సాధిస్తారని అన్నారు. క్రమశిక్షణతో సమయాన్ని వృదా చేయకుండా చదవాలన్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు త్వరలో ఎంఆర్పీ ఆధ్వర్యంలో ఖికాంపిటీటివ్ ఎగ్జామినేషన్ సెల్ఖి హాలియాలో ఏర్పాటు చేయనున్నమని, దీని ద్వారా అన్నీ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ మరియు మెటీరియల్ అందిస్తామని అన్నారు. విద్యార్థులు పుస్తక పఠన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ శిల్పా, ఘన్ శ్యామ్, హైమావతి, అధ్యాపకులు, ఆది రెడ్డి, కుకుడాలా ఆంజనేయులు, నాగి రెడ్డి, నక్క శేఖర్, ఖీరీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 4:

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ఆదేశానుసారం అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పేరూరు బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మత్తులను పూర్తి చేశారు. కార్తీక మాసం శివాలయంలో పూజలు చేసే భక్తులకు, విద్యార్థులకు, వ్యవసాయ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జానపాటి రామలింగ యాదవ్, ఎడవెల్లి రామకృష్ణ, గ్రామస్తులు భాష, గని, అబ్బర్, పసుల శ్రీరాములు, పసుల రవి, అన్వర్, రషీద్, చిన్నబోయిన సీనయ్య, గోపనబోయిన మంగయ్య, రవి, సంతోష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి పై దాడి :కేసు నమోదు

హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 4:



అనుముల మండలం ముక్కమాల గ్రామపంచాయతీ కార్యదర్శి తుమ్మలూరి గోవర్ధన్ రెడ్డి పై అదే గ్రామానికి చెందిన గోనె శ్రీనివాసరావు దాడి చేశారని హాలియా పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేయడంతో హాలియా పోలీసులు కేసు నమోదు చేశారు. గోనె శ్రీనివాసరావు అనే వ్యక్తి అకారణంగా నాతో గొడవ పెట్టుకుని నన్ను దుర్భాషలాడాడని నేను చెప్పినట్టు డ్యూటీ చేయాలని నన్ను బెదిరించి గాయపరిచినట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ మేరకు హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేడే కార్తీక పౌర్ణమి... కార్తీక పౌర్ణమికి ముస్తాబైన శివాలయాలు

*చండూరు,4నవంబర్,ప్రభాతవార్త:*

కార్తీకమాసంలో పౌర్ణమిరోజు జరుపుకునే విశిష్ట పర్వదినం కార్తీక పౌర్ణమి.నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా చండురు మండలంలోని పలు దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.శివుడికి విశేష పూజలు,అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు అశేషంగా తరలివస్తున్ననేపథ్యంలో ఆయా దేవాలయాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు దేవాదాయశాఖవారు.ఈ కార్తీక పౌర్ణమిరోజు ప్రత్యేకంగా శివుడిని,మహా విష్ణువును పూజిస్తారు.కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అంటే కార్తీక మాసంలో శుక్లపక్షంలో పున్నమి తిథికలిగిన పదిహేనవరోజు.



ఈ పౌర్ణమిరోజున శివాలయాల్లో రుద్రాభిషేకంచేసిన వారికి సకల సంపదలు చేకూరుతాయని విశ్వాసం.ఇందులోభాగంగా శివుడికి మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం చేయించినట్లయితే కోటి జన్మల పుణ్యఫలం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం.ఈ కార్తీక పౌర్ణమి మహాశివరాత్రితో సమానమైన పుణ్యదినం.ఈ పర్వదినాన్ని త్రిపురి పూర్ణిమ, దేవ దీపావళి అని కూడా అంటారు.

కార్తీక పౌర్ణమి కథ: మహాభారత కథనాన్ని అనుసరించి కార్తీకేయుడు తారకాసురుని సంహరించినరోజే కార్తీకపౌర్ణమి.ప్రజలను నానా రకాలుగా హింసిస్తున్న తారకాసుడులు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నట్లు చెబుతారు.వేయ్యేళ్ల రాక్షసుల పాలన అంతరించిన శుభ సందర్భంగా మహాశివుడు తాండవం చేశారని పురాణాలు చెప్తున్నాయి.కార్తీక పౌర్ణమి అటు శివునికి,ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు.ఈ రోజున దీపాలు వెలిగిస్తే పాపాలు హరించుకుపోతాయని, కార్తీక సోమవారాలలో,కార్తీక పౌర్ణమిరోజున రుద్రాభిషేకాలు చేయిస్తారు.ఈ విశిష్ట దినాన సత్యనారాయణస్వామి వ్రతం చేసుకోవడం చాలా శ్రేష్టం.

కార్తీక పౌర్ణమిరోజు తెల్లవారుజామున స్నాన జపాదులు ముగించుకుని ఆలయానికి వెళ్లి దేవుడిని దర్శించుకోవాలి.భక్తులుశివుడికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,అర్చన కార్యక్రమాల్లో పాల్గొంటారు.రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు.అలా చేయడంవల్ల ఏడాదిమొత్తం దీపారాధనను సూచిస్తాయని వేదపండితులు చెబుతారు.ఈ దీపాలను అరటిదొన్నెపై ఉంచి,నదిలో లేదా కొలనులో వదులుతారు.ఇంకొందరు శివాలయాల్లో దీపాలువెలిగిస్తారు.వీలులేనివారు ఇంట్లోనే దువునిముందు,తులసికోటవద్ద దీపం వెలిగిస్తారు.మహిళలు తమ సౌభాగ్యంకోసం పసుపు,కుంకుమ,పుష్పం,తాంబూలాలతోపాటు కార్తీక పురాణ పుస్తకాలను దానంగా ఇవ్వడం చాలామంచిదని పండితులు అంటున్నారు.శివాలయాల్లో సహస్ర లింగార్చన,మహా లింగార్చన చేసినవారికి సర్వ శుభాలు ప్రాప్తిస్తాయని పురాణ వచనం,కార్తీక పౌర్ణమినాడు శివాలయాల్లో దీపారాధన చేయడం అంటే ముక్కోటి దేవతలను పూజించడమేకాకుండా సకల పుణ్యనదుల్లో స్నానం చేసిన ఫలం తక్కుందని,కార్తీక పౌర్ణమినాడు చేసే దీపారాధనతో ఇహలోకంలో సుఖ సౌఖ్యాలు,పరలోకంలో ముక్తి లభిస్తాయని చెబుతారు.ఈ విశేష పర్వదినాన గంగా మహోత్సవం కూడా నిర్వహిస్తారు.ఈ పర్వదినాన కేదారేశ్వర వ్రతం కూడా ఆచరిస్తుంటారు.ఈ వ్రతం భార్యాభర్తలమధ్య ప్రేమను పెంచుతుందని పురోహితులు చేబుతున్నారు.ఆదిదంపతులకు ఇష్టమైన ఈ వ్రతంలో 21 సంఖ్యకు చాలా ప్రాముఖ్యత ఉన్నది.21 దారాన్ని తోరణంగా,21మంది ద్విజులను పూజించిన అనంతరం కలశంలోకి కేదారేశుని ఆవాహనం చేసి పూజ అనంతరం 21 అరెసెలు,21రకాల ఫలాలు,పాయసం నైవేద్యంగా సమర్పించాలి.ఈ వ్రతంలో 21సంఖ్యకు ప్రాముఖ్య ఎందుకంటే శిశువు పుట్టినప్పుడు 21 దోషాలు ఉంటాయి.కేదారుని పూజించడంవల్ల ఈ దోషాలు నశిస్తాయి. కేదారుని పూజించడంవల్ల పరోక్షంగా సూర్యుడినికూడా ఆరాధించినవాళ్లమవుతాం.

# డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగు శతజయంతి సభను జయప్రదం చేద్దాం

*యాదగిరిగుట్ట నవంబర్ 4, ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట మండల కౌన్సిల్, మండల కార్యవర్గ సభ్యులు పెరబోయిన పెంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కన్పూర్ లో ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర బాగాన నిలబడి పోరాటం చేసింది అదేవిధంగా భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాటాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని 4వేల కమ్యూనిస్టుల బలిదానం తో 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర అని గుర్తు చేశారు.ఈ



దేశంలో ఎదుర్కొంటున్న కార్మిక,కర్షక, విద్యార్థి,నిరుద్యోగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాటాలు చేస్తున్నదని ఆయన అన్నారు. సిపిఐ (100 సంవత్సరాల) శతజయంతి ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహిస్తున్న బహిరంగసభకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పార్టీ సభ్యులు, సానుభూతి పరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావ్నేశలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, కొల్లూరు రాజయ్య, ఎండి ఇమ్రాన్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మున్సిపల్ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ సహాయ కార్యదర్శి పేరబొయిన బంగారి, గోరేటి రాములు, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి ఆరే పుష్ప, మండల అధ్యక్షుడు గుండు వెంకటేష్,మద్దూరు భాగ్యమ్మ, నాదగానికి కిష్టమ్మ,నేరట లక్షి ్మ, గడ్డం యాదమ్మ,బోదాస్ స్వామి చందు నాయక్,

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

*ఆలేరు, నవంబర్ 4, ప్రభాతవార్త:*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, ధాన్యం నిల్వ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.మంగళవారం ఉదయం కురిసిన వర్షంతో ధాన్యం తడిసిందా లేదా అని కలెక్టర్ సిబ్బందిని ప్రశ్నించారు. రైతులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ అకాల వర్షాలు ఎప్పుడెప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉంది, కాబట్టి ధాన్యం కుప్పలను తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలి" అని సూచించారు.ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, టాబ్ ఎంట్రీల వివరాలు కూడా కలెక్టర్ తెలుసుకున్నారు. తేమశాతం నిర్ధారణ రోజువారీగా నిర్వహించి, వచ్చిన ధాన్యాన్ని క్రమపద్ధతిలో కాంటా వేయాలని నిర్వాహకులను ఆదేశించారు.రాబోయే సీజన్‌లో రైతులు విశ్రాంతి తీసుకునేలా, అవసరమైన అన్ని మోలిక సదుపాయాలను కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వి. ఆంజనేయులు,, ఎంపీడీఓ, సత్య ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఐ పూర్ణచందర్, సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, ఐకెపి సిబ్బంది, , మార్కెట్ యార్డ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆదేశాలతో ధాన్యం కొనుగోలు నిలిపివేత.. మండలంలోని అన్ని మ్యాచర్ మిషన్ల రిపేర్లు.. త్వరలోనే కొత్త మిషన్ల పంపిణీ....

*రాజాపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:*

రాజపేట మండలంలోని 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ శాతాన్ని నిర్ధారించే మిషన్లు రైతులను తీవ్ర నష్టపరిచే విధంగా ఉండగా వాటిని మంగళవారం రిపేర్ చేయించారు. ఈనెల నాల్గవ తేదీన వార్త దినపత్రికలో ప్రచురితమైన వార్తకు జిల్లా అధికారులు, ఆర్డీవో వెంటనే స్పందించారు. ధాన్యం కొనుగోలను నిలిపివేశారు. తేమ శాతాన్ని నిర్ధారించే మ్యాచర్ మిషన్ లో భారీవ్యత్యాసం ఉండగా రైతుల సహకారంతో ఇట్టి విషయాన్ని బయట పెట్టగా యంత్రాగం ఒక్కసారిగా స్పందించారు. పూర్తి 17 మ్యాచరు మిషన్లను ఆలేరు నుండి ప్రత్యేక టెక్నీషియన్ ను రప్పించి ఏవో పద్మజ ఆధ్వర్యంలో రిపేర్లు చేయించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న మ్యాచర్ మిషన్లు రిపేర్ చేయించినట్టు వ్యవసాయ తెలిపారు. ఐదు ఐకెపి సెంటర్లలో మెషిన్లు, 12 పిఎసి ఎస్ పరిధిలో ఉన్న మిషన్లలో ఏర్పడిన సాంకేతిక లోపాలు ఆలేరు నుంచి టెక్నీషియన్ ను పిలిపించి రిపేరు చేయించినట్లు తెలిపారు. ఆర్డీవో ఆదేశాలతో మిషన్లలో ఏర్పడిన లోపాలు అన్ని సరి చేసినట్లు తెలిపారు. బుధవారం నుంచి కొనుగోళ్ల రైతులకు ఎలాంటి ఇబ్బందురైతులకులు లేకుండా జరుగుతాయని ఆమె తెలిపారు.

# మునుగోడు వార్త

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆర్డీవో



*కొండమల్లేపల్లి,4నవంబర్,ప్రభాతవార్త:*

రైతులు పండించిన ప్రతి ధాన్యంగింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రమణారెడ్డి అన్నారు.మంగళవారం కొండమల్లేపల్లి మండలంలోని చిన్న అడిశర్లపల్లి,పెండ్లిపాకల గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని,ధాన్యం అమ్మడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని అన్నారు.గతంలోకంటే ప్రస్తుతం మంచిగిట్టుబాటు ధర కల్పిస్తున్నామని అన్నారు.రైతులు పండించిన వరిధాన్యాన్ని ప్రతి గింజను కొనుగోలు చేయడానిక ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.ఏ గ్రేడ్ ధర రూ.2,389,బి గ్రేడ్ ధర రూ. 2369 ఇవ్వనున్నట్లు తెలిపారు.మిల్లర్లుకూడా రైతులను గౌరవించి,వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,డిటిసిఎస్ సయ్యద్ ముబీన్,మండల వ్యవసాయ అధికారి జానకిరాములు,సిఈవో పల్లా తిరుపతిరెడ్డి,ఏఈవో మల్లేష్,మానిటరింగ్ ఆఫీసర్ శివకుమార్, డైరెక్టర్లు మారం అశోక్‌రెడ్డి, తేలుకుంట్ల యాదగిరిరెడ్డి,గ్యార శ్రీను,అమర్‌సింగ్,రాజు, దూదిపాల లింగారెడ్డి,మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్,మాజీ సర్పంచులు శ్రీరాములు,మధు నాయక్,రైతులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలు అందించడమే ధ్యేయం



*కొండమల్లేపల్లి,4నవంబర్,ప్రభాతవార్త:*

విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా విద్యుత్‌సంస్థ ముందుకు వెళుతుందని విద్యుత్ డిఈ విద్యాసాగర్ తెలిపారు.ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆయన సిబ్బందితో కలిసి దేవరకొండ రోడ్డులోగల యంత్రికలను పరిశీలించడంతోపాటు,వాటి చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ ప్రతివారంలో మంగళ,గురు,శనివారాలు మూడు రోజులపాటు విధిగా ఉదయం ఒకగంట సిబ్బందితో కలిసి ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే అందుబాటులో ఉన్న విద్యుత్ సిబ్బందికి లేదా తన దృష్టికి తీసుకువస్తే,వీలైనంత త్వరగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ లైన్‌ఇన్‌స్పెక్టర్ కె.వాణిపాల్,సబ్ ఇంజనీర్ మల్లేష్,చందు,రవి, నవీన్,శంకర్, హథిరామ్, ఉన్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థానానికి 10లక్షల రూపాయల విరాళము.

*యాదగిరిగుట్ట, నవంబర్, 04,ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట శ్రీ లక్షి ్మ నర్సింహా స్వామి వారికి హనుమకొండకు చెందిన ఏపూరు శ్రవణ్ కుమార్, స్వామి వారి నిత్యాన్న పథకమునకు 8 ఎనిమిది లక్షల రూపాయలు అలాగే గరుడ ట్రస్ట్ నకు 2 రెండు లక్షల రూపాయలు మొత్తము 10 లక్షల రుపాయల చెక్కును కార్యనిర్వాహణాధికారి శ్రీ రవి నాయక్ ఐఏస్ వారికి అందజేశారు.

# మొంథా తుఫాన్...
# పత్తి రైతు ఆగమాయేన్

### కూలీల కొరత, వర్షాలతో తీవ్ర నష్టాలు



**చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త :** మొంథా తుఫాన్‌తో కురుస్తున్న వానలు పత్తి రైతులను ఆగమాగం చేస్తున్నాయి. భారీ పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పత్తి సాగు చేసిన రైతులకు ఓ వైపు వర్షాలు, మరోవైపు కూలీల కొరత కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. చిట్యాల మండలంలో సాగు చేసిన మొదట్లో వర్షాలు సరిగ్గా కురవకపోయిన



మొక్కలు కాపాడుకున్నారు. పత్తి చేతి కొచ్చే సమయంలో వర్షాలు కురుస్తుండటంతో తీవ్ర నష్టాలపాలవుతున్నారు. పత్తి తీద్దామనుకుంటే కూలీలు దొరకడంలేదు. దీంతో వందలాది ఎకరాల్లో పత్తి చేనులోనే వర్షానికి తడిసి రాలిపోతోంది. ఫలితంగా సరైన ధర రాక నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కూలీల ఖర్చే అధికం...

స్థానికంగా కూలీలు దొరక్కపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి తీసుకొస్తున్నారు. కిలో పత్తి తీసేందుకు రూ.15 నుంచి రూ.20 వరకు ఖర్చు అవుతుందని, తడిసిన పత్తికి మార్కెట్టులో రూ.6 వేలు కూడా రావడంలేదని రైతులు చెబుతున్నారు. ఒక్కసారి కూడా పూర్తి స్థాయిలో పత్తి తీయలేదని వాపోతున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది.

# ఉచిత వైద్య శిబిరాలతో
# పేద ప్రజలకు ఎంతో మేలు

### మాజీ సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్ గౌడ్



**చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో రుద్రారపు చందు జ్ఞాపకార్థంగా ప్రాగ్మా హాస్పిటల్, లాలిత్యం హాస్పిటల్ సహకారంతో మాజీ సర్పంచ్ వాణి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించి వైద్య



పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ నేతృత్వంలో వైద్యబృందం సుమారు 300 మంది రోగులకు బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులతో పాటు పలు జబ్బులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయుంచుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో బోయపల్లి ప్రణయ్ కుమార్, కొండ శేఖర్, చిలివేరు పరమేష్, రుద్రారపు వెంకన్న, ప్రవీణ్, సుధాకర్, గ్రామ ప్రజలు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను
# సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్, నవంబర్ 4, ప్రభాతవార్త ,




గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని మునుకుంట్ల గ్రామ పంచాయతీ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉచిత కంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు వృద్ధులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ సందర్భంగా వైద్యులు సుమారు 100 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 15 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు



సూర్యాపేట లయన్స్ క్లబ్ కు తరలించారు. అనంతరం మునుకుంట్ల ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ఈదులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు చెందిన 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా కట్టంగూర్ హైస్కూల్లో నల్లగొండ లరన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 200 విద్యార్థులకు దంత, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యుడు ఓరుగంటి శ్రీనివాస్, అగర్వాల్ కంటి వైద్య నిపుణులు, విజన్ టెక్నీషియన్ స్వాతి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల పిచ్చయ్య, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి పోగుల రాములు, సభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, తవిడబోయిన నరసింహ, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, ఎర్రమాద అశోక్, వేముల సాయికుమార్, మాజీ సర్పంచ్ గడుసు శంకర్ రెడ్డి, తవిడబోయిన భవానీ, గడగోజు సుజాత తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో
# పాల్గొన్నా ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్0 4



జూబ్లీహిల్స్ నియెజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా మంగళవారం నాడు రహమత్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎన్నికల ఇంచార్జ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడచిన పది ఏళ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా వెనుకబడిపోయిందని, ఈసారి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు..ప్రతి ఇంటి ప్రజలు చేతి గుర్తు మీద ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పథకాలతోనే
# జూబ్లీహిల్స్ లో గెలుస్తాం

### డిసిసి ప్రధాన కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్



**కట్టంగూర్, నవంబర్ 4, ప్రభాతవార్త,** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్ అన్నారు. మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు, మంగళవారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మద్దతుగా యూసుఫ్ గూడాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ను పదేళ్లు అధికారంలో నుండి పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఎవరిని అడ్డంకులు సృష్టించిన జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, రాజా రమేష్ యాదవ్, అల్లి సుభాష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలి

**చిట్యాల రూరల్, నవంబర్ 04, ప్రభాతవార్త :** బ్రాహ్మణ వెల్లంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కాల్వ నిర్మాణంలో భాగంగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో భూములు కోల్పోతున్న రైతుల అభ్యంతరాలను స్వీకరించేందుకు అధికారులు మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ మార్కెట్ విలువల ప్రకారంగా న్యాయమైన నష్ట పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రకారమే భూముల విలువ నిర్ణయిస్తే, ఎకరం భూమిని కోల్పోయిన రైతు అర ఎకరం భూమి కూడా కొనలేని పరిస్థితి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న కమతాల రైతుల భూముల మధ్యగానే కాలువ వెళ్తుండటంతో వ్యవసాయం చేయలేని పరిస్థితి తలెత్తుతుందన్నారు. సమీప గ్రామమైన గోపలాయపల్లిలో పదేళ్ల క్రితం ఎకరాకు రూ.12 లక్షల నష్టపరిహారం చెల్లించగా, ఇప్పుడు ఎకరాకు రూ.8 లక్షలే ఇస్తామంటూ అధికారులు చెప్పడంపై రైతులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జొర్రిగల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ నర్రా మోహన్ రెడ్డి, చింతపల్లి కృష్ణయ్య, దూదిగామ స్వామి, మల్లేశం, రాచకొండ శ్యాంసుందర్‌తో పాటు పలువురు రైతులు, నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సృజనాత్మకత అవసరం: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ .ప్రభాతవార్త. నవంబర్0 4**
మంగళవారం నల్గొండ జిల్లా కేంద్ర సమీపంలోని రాంనగర్లో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలలో ఒకేషనల్ ట్రైనింగ్ పై విద్యార్థినులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ . జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలు ,9 ,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా ముందుగా వాటిపై అవగాహన కల్పించి అనంతరం సెట్విన్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక వృత్తులపై శిక్షణ కార్య క్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్ల డించారు. మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను చదువుతోపాటు, ఒకేషనల్ కోర్సులలో అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందని, అంతేకాక వారికి క్రియేటివిటీ కలిగించాల్సిన అవసరం ఉంది .ఇంజనీరింగ్, మెడిసిన్ లలో సైతం కొత్త టెక్నాలజీ అభివృద్ధి కావడం వల్ల అనేక మార్పులు చేసు కుంటున్నాయని ,భవిష్యత్తులో పోటీ పరీక్షలు ఎదుర్కొనేందుకు ఇవి విద్యార్థులకు బాగా ఉపయోగ పడతాయని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ , కేజీబీవీ కళాశాలలు, పాఠశాలల్లో చదివే ఇంటర్, 9, 10 తరగతుల విద్యార్థులకు బ్యాచులవారిగా సెట్విన్ ద్వారా ఒకేషనల్ శిక్షణ పై వారి విద్యా సంస్థల్లోనే శిక్షణ ఇస్తామని తెలిపారు.సెట్విన్ ద్వారా ఇచ్చే కోర్సులలో వెబ్ ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిఫికేషన్, ఎడ్యు కేషనల్, టెక్నికల్ కోర్సులు ఎన్నో ఉన్నాయని తమ అభ్యర్థన మేరకు సెట్విన్ మొత్తం ఫీజులో సగం ఫీజు రాయితీగా ఇవ్వనుందని, తక్కిన 50!! ఫీజును కూడా కట్టలేని నిరుపేద విద్యార్థు లకు జిల్లా యంత్రంగా తరఫున ఫీజు చెల్లిస్తామని తెలిపారు. సెట్విన్ ద్వారా వారంలో నాలుగు రోజులు ఒకేషనల్ కోర్సులపై శిక్షణ నిర్వహిస్తామని, కేవలం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు మాత్రమే శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, పాఠశాల పూర్తయిన తర్వాత ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని, అందువల్ల ప్రతి విద్యార్థి ఏదో ఒక వృత్తి విద్యలో శిక్షణ పొందాలని కోరారు. విద్యార్థులు వారికి ఇష్టం ఉన్న కోర్సులను ఎంపిక చేసుకుని శిక్షణ పొందవచ్చని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సెట్విన్ ద్వారా నిర్వహించే కోర్సులు, క్యారియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో మంచి స్థానాన్ని పొందేందుకు పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధన కు కృషి చేయాలని, బాగా చదువుకోవాలని చెప్పారు. ఇటీవల కాలంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల దేశ మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించడాన్ని ఆమె గుర్తు చేయడమే కాకుండా, నిఖత్ జరీనా లాగ విద్యార్థినిలు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఏది సాధించాలన్న మానసికంగా దృఢంగా ఉండాల్సిన అవసరం ఉందని, చిన్నచిన్న వృత్తులు, ఉద్యోగం ద్వారానే భవిష్యత్తులో సమాజంలో ఉన్నత పదవులు, ఉన్నత స్థానాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ సంవత్సరం వార్షిక పరీక్షలలో మొదటి రెండు స్థానాలలో నిలిచే ఇంటర్మీడియట్ తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు దేశంలో వారు కోరుకున్న చోటుకు విమాన ప్రయాణంతోపాటు రెండు రోజులు ఉచిత భోజనం వసతి సౌకర్యం కల్పిస్తామని అలాగే బాగా చదువు చెప్పిన టీచర్లకు కూడా ఈ సౌకర్యం కల్పిస్తామని అందువల్ల బాగా చదవాలని కలెక్టర్ కోరారు.ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, డీఈఓ బిక్షపతి, తదితరులు మాట్లాడారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్,సెట్విన్ ప్రతినిధి రేణుక, ప్రిన్సిపల్ కుబ్రా ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్యాలయం ముందు ధర్నా

### బకాయిలు విడుదల చేయకుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, మంత్రులను అడ్డు కుంటాం

### కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్

**నల్గొండ .ప్రభాతవార్త .నవంబర్04** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని జోరు వానలోనూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల కు ఇవ్వవలసిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై రాష్ట్ర క్యాబినెట్లో చర్చించాలని, డిమాండ్ చేశారు.విద్యార్థులకు రావలసిన రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినాత్మకంగా చర్యలు చేపట్టడం విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పైన కపట ప్రేమ నటిస్తూ కేవలం హంగులు ఆర్భాటాలకే రాష్ట్ర ప్రభుత్వం పరిమితమవుతూ విద్యార్థులను పట్టించుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా 8000 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు పోరాటాలతో ముందుకు కొనసాగుతామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్రంలో ఒకవైపు ప్రవేట్ కళాశాలలు రియంబర్స్మెంట్ కొరకు బంద్ నిర్వహిస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలను బ్లాక్ మెయిల్ చేయిస్తూ విజిలెన్స్ దాడులు నిర్వహిస్తూ ప్రైవేట్ కళాశాలలను వేధిస్తున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని వారు తెలియజేశారు. కనీసం విడుదల చేయవలసిన స్కాలర్షిప్ ఫీజు రేయింబర్స్మెంట్ ని విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ చేస్తుందని వారు ఆరోపించారు. ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులకు కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతుందని విద్యా వ్యవస్థని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అణిచివేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సోయి తెచ్చుకొని విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ప్రవేట్ యజమాన్యాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. విడుదల చేయని యెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని వారు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ కుర్ర సైదా నాయక్ , కోరే రమేష్, బుడిగ వేంకటేష్,ముస్కు రవిందర్ , మారుపాక కిరణ్,మూడవత్ జగన్ నాయక్,సైఫ్, నవదీప్,న్యూమన్, రియాజ్ , సాయి వెంకట్ అఖిల్ మహేష్ బాబు కార్తీక్ సంపత్ వర్షిత్ రామలింగం రాజేష్, మల్లేష్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.







## తెలంగాణ శాసన మండలి భవనం పునర్నిర్మాణ పనులను, పర్యవేక్షించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ .ప్రభాతావార్త. నవంబర్04** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అతి త్వరలోనే శాసన మండలి భవన ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగనుంది. ,తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహా చార్యులు, ఆర్!!బి , అగాఖాన్ సంస్థ, మరియు తదితర అధికారులతో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జరుగుతున్న పనులపై నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ“ రాబోయే సమావేశాలు అసెంబ్లీ పక్కనే ఉన్న ఈ భవనంలోనే నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. శాసన మండలి నూతన సమావేశ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అతి త్వరలోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని , తాజాగా ఇప్పటి వరకు పూర్తి అయిన పనుల గురించి సీఎం ఆరా తీశారని , ఖచ్చితంగా శాసన మండలి సమావేశాలు పాత భవనంలోనే నిర్వహించాలని వారు ఆదేశించారని తెలిపారు. పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగం పెంచాలని , త్వరగా భవనాన్ని పూర్తి చేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు .

## యాసంగి ధాన్యానికి బోనస్ చెల్లించాలి

### ఆరు నెలలు అవుతుంది
### వెంటనే విడుదల చేయాలి
### అప్పుల పాలయ్యాం..
### ఆదుకోవాలని రైతుల వేదన
### గుత్తా సుఖేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన రైతులు



**నల్గొండ. ప్రభాతవార్త. నవంబర్ 04** నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసి బోనస్ విడుదల చేసేందుకు కృషి చేయాలని వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం యాసంగి బోనస్ ను వెంటనే విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. . గత ఏప్రిల్లో యాసంగి సాగుచేసిన ధాన్యానికి మిల్లర్లు క్వింటాకు రూ.2400 ధర నిర్ణయించినా, రూ.500ల బోనస్ కు ఆశపడి ఐకేపీ సెంటర్లలో విక్రయించడంతో క్వింటాలుకు తరుగు కింద 10కేజీలు, ఆరబోత కూళ్లు, పట్టా కూళ్లు హమాలి చార్జిలు మొత్తం కలిపి క్వింటాకు 400వరకూ నష్టపోయామని ఓ కౌలు రైతు ఆవేదన చెందారు. మండలి చైర్మన్ రైతులతో మాట్లాడుతూ ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. వినతీపత్రం సమర్పించిన వారిలో ధార భిక్షమయ్య, విజయ్, భాస్కర్, రామలింగయ్య, కాశయ్య, బాబు, వెంకటయ్య, శ్రీను, జానకిరాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, భాస్కర్ నాయక్, శ్రీను నాయక్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల్లో వ్యాపార నైపుణ్యాన్ని పెంపొందించాలి

ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం

రామన్నపేట, నవంబర్ 4 ప్రభాతవార్త

విద్యార్థుల్లో వ్యాపార నైపుణ్యాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలనే ఏకో బజార్ ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాహత్ ఖానం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం ఏర్పాటు చేసిన ఏకో బజార్ ను పలువురు స్థానికులు తిలకించారు. కళాశాల విద్యార్థులచే పలు వస్తువులు, తినుబండరాలు, ప్లాస్టిక్ రహిత పదార్థాలతో 16 స్టాళ్లను ఏర్పాటు చేసి సందర్శకులకు విద్యార్థుల ఉద్దేశాన్ని వివరించారు. స్టాళ్లల్లో ప్రదర్శించిన పిండివంటలను విద్యార్థులే స్వయంగా తయారుచేసి అమ్మకాలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మంచి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఉపాధిని పొందే అవకాశం కలుగుతుందని సూచించారు. ఈ ప్రదర్శన కార్యక్రమానికి పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సి. జగదీష్ ,కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. వెంకటేశ్వరరావు, ఐక్య ఏ.సీ కోఆర్డినేటర్ డాక్టర్




లక్ష్మీ ్మ నీలిమ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె .చిన్నబాబు, పాలనాధికారి జీ .కరుణాకర్, అధ్యాపకులు డాక్టర్ రత్న మంజుల, డాక్టర్ జి. సునీత, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సి.హెచ్ వెంకటేష్ గౌడ్, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ ఎం. బ్రహ్మం, డాక్టర్ ఎం. రవీందర్రావు, డాక్టర్ ఆర్ శ్రీను, టి. శ్రీనివాస్, బాలరాజు, అమర్, నరేష్ ,ఆంజనేయులు, రవి ,రాధిక తదితర అధ్యాపకులతో పాటు కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ నిర్వహణ ఏర్పాట్లు సమన్వయంతో చేసుకోవాలి

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష

రామన్నపేట, నవంబర్ 4 ప్రభాతవార్త

15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష సూచించారు. రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష సమక్షంలో మంగళవారం సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నా రు. లోక్ అదాలత్ లో కేసులు



పరిష్కరించుకోవడానికి కక్షి దారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వేంకటేశ్వర్లు, రామన్నపేట, వలిగొండ, ఎస్ఐ లు డి.నాగరాజు, యుగేందర్ గౌడ్, నాగరాజు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదలపై డిగ్రీ,పీజీ కళాశాలు నిరవధిక సమ్మె

భువనగిరి రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త



:తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులతో కలిసి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల చేయాలని నిరవధిక బంద్ చేపట్టారు ఈ సందర్భంగా మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలో నవభారత్, జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు వినాయక చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేసినారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుపై నిరక్ష ్యం వహించకుండా తక్షణమే బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేట్ ప్రెసిడెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మనిపాల్ రెడ్డి పలు కళాశాలల ప్రిన్సిపల్ లు అధ్యాపకులు హాజరైనారు.

## యువత విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్రావు




భువనగిరి రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు భువనగిరి యువజన సర్వీసులు,క్రీడల శాఖ ఆధ్వర్యం లో ఖిల్లా సమీపంలో జిల్లా యువజనోత్సవాలు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా యువజన, క్రీడల అధికారి ధనంజనేయులు, హెరిటేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్షి ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశములో కీలక సంస్కరణలు, మార్పులకు స్వామి వివేకానంద శ్రీకారం చుట్టారాని,భారతీయుల్లో ఐక్యతను, జాతీయ భావాన్ని తట్టి లేపారని అన్నారు.ఆయన భోదనలు, సందేశాలు అప్పట్లో యువతను సన్మార్గంలో నడిపించి ఆయన యూత్ ఐకాన్ అయ్యారని అన్నారు.హెరిటేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్షి ్మ మాట్లాడుతూ స్వామి వివేకా నంద భారత దేశ ఔన్నత్యాని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని,125 ఏళ్ల క్రితం చికాగో లో జరిగిన సర్వమత సమ్మేళ్లన సభలో అమెరికా దేశపు ప్రియ సహోదరులారా అంటూ యువకుల ఆలోచనలు, ఆశయాలను చాటి చెప్పారని అన్నారు.కె.ధనంజనేయులు మాట్లాడుతూ స్వామి వివేకా నంద భారత దేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్, లలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సామూహిక,వ్యక్తిగత ప్రదర్శనలలో వ్యాస రచన పోటీ,పోస్టర్ మేకింగ్,ఉపన్యాస పోటీ,కవిత్వం,జానపద నృత్యాలు,జానపద గేయాలతో అలరించారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విధ్యార్ది విధ్యర్డులకు కళ్ళకారులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సినిమా డ్యాన్స్ కొరియోగ్రాఫర్ కపిల్ మాస్టర్, మాస్టర్లు రమేష్ రాజు, శ్రీనివాస్, గణేష్,విద్యార్థిని విద్యార్థులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## చేయి చేయి కలుపుదాం తోటి మిత్రుని కుటుంబానికి భరోసానిద్దాం

.బాధిత కుటుంబానికి తోటి మిత్రుల సహాయం

రామన్నపేట, నవంబర్ 4 ప్రభాతవార్త



చేయి చేయి కలుపుతూ తోటి మిత్రుని కుటుంబానికి భరోసాగా ఉండాలనే నినాదంతో మిత్రులంతా ఏకమైన వైనం.మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన చలమల్ల శ్రీనివాస్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న శ్రీనివాస్ మిత్రులంతా కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలవడానికి వారంతా కలిసి పోగేసిన 94, 317 రూపాయలను మంగళవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ ్మనరసు మాట్లాడుతూ బాధిత మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులంతా ఏకమై అండగా నిలబడడం అభినందనీయమని, శ్రీనివాస్ కుటుంబానికి గ్రామం భరోసాగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్, నాయకులు గోశిక చక్రపాణి, సాయిని శేఖర్, పున్న భద్రాచలం, పున్న కనకరత్నం, చిలువేరు వెంకటయ్య, మూడుదుట్ల రాజు, దొంత యాదగిరి, పున్న యాదగిరి, గంజి రామకృష్ణ, పున్న శివకుమార్, సింగం ఉపేందర్ తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పెంటయ్య గౌడ్ మృతి

బీబీనగర్ నవంబర్ 4 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన మాజీ గౌడ సంఘం అధ్యక్షులు, కుల పెద్దలు ఎరుకల పెంటయ్య గౌడ్ (82) సోమవారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. గ్రామ గౌడ సంఘం అధ్యక్షులుగా దీర్ఘకాలం పని చేశారు. గౌడ సామాజిక కుల పెద్దలుగా కొనసాగారు. ఆయన మృతి పట్ల పలు పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు. మంగళవారం జరిగిన అంత్యక్రియలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు పంజాల రామాంజనేయ గౌడ్, పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లతోపాటు మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

అడ్డగూడూరు,నవంబర్ 04 ప్రభాతవార్త:

మండల పరిధిలోని చౌల్లరామారం, కోటమర్తిలో గల ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను, పట్టణ కేంద్రంలోని ఆర్ సీఎస్ ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి పీ. వెంకటరమణారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రికార్డులను ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పాండురంగచారి, ఏఈవో దయాకర్ ఎరువుల డీలర్లు, ఐకెపి నిర్వాహకులు పాల్గొన్నారు.



# విధుల్లో పాఠశాల బస్సు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి




### మద్యం సేవించి వాహనాలు నడిపే కఠిన చర్యలు

మిర్యాలగూడ. నవంబర్ 4 ప్రభాతవార్త

విధి నిర్వహణల్లో పాఠశాల బస్సు డ్రైవర్లు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వాహనం నిర్వహణ నడిపేటప్పుడు రవాణా శాఖ నిబంధనలు కచ్చితంగా పాటించాలని మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు ఆదేశించారు. మంగళవారం మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయంలో స్కూల్ బస్ డ్రైవర్ల అవగాహనా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పాఠశాల బస్సు డ్రైవర్లు పూర్తి ఏకగ్రత తో బస్సులు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బస్సు డ్రైవర్ల నిరక్ష్యంగా వ్యవహారిస్తే డ్రైవర్లు తో పాటు పాఠశాల యాజమాన్యం పై చర్యలు ఉంటాయన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడ వద్దన్నారు. పాఠశాల విద్యార్థులను సురక్షితంగా ఇంటి నుంచి పాఠశాల వద్దకు అదేవిదంగా పాఠశాల అనంతరం ఇంటి వద్దకు క్షేమంగా చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్, అటెండర్ లు తీసుకోవాలన్నారు. బస్ ల ఫిట్ నెస్ పరీక్షించుకోవాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తో పాటు ఆక్సిజన్ సిలిండర్ తదితర అత్యవసర సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసర ద్వారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు జెట్టి సోమ నరసయ్య, నాగభూషణంరావు, రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, ఎస్సై రాంబాబు

## రైతు నేస్తం ప్రోగ్రాంకు రైతులు తప్పనిసరిగా హాజరు కావాలి



### జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రావణ్ కుమార్

మిర్యాలగూడ, నవంబర్ 4 ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి రైతులంతా తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ కోరారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిల్ హెల్త్ కార్డులో ఎరువుల వాడకం ఎలా చేయాలో పూర్తి వివరాలు ఉన్నాయని, దాని ప్రకారం ఎరువుల వినియోగం జరపటం వలన ఆరోగ్యకరమైన పంటలు, అధిక దిగుబడితో అందుతాయని అన్నారు. విచ్చలవిడిగా ఎరువుల వాడకం వలన భూసారం కూడా తగ్గిపోతుందని, ప్రభుత్వం సూచించిన విధంగా హెల్త్ కార్డులను అనుసరించి ఎరువుల వినియోగం చేపట్టడం వలన ఆరోగ్యకరమైన పంటలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జ్ ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, మండల వ్యవసాయ అధికారిని రుషింద్రమణి, ఏ ఈ ఓ లు సైదులు, పార్వతి, పుల్లారెడ్డి, ప్రియాంక, రైతులు నామిరెడ్డి మట్టా రెడ్డి,కొడాలి ప్రభాకర్, రాంబాబు, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం మండల కేంద్రంలో కోతుల బెడద



### రక్షించండి మహా ప్రభో అని వేడుకున్న ప్రజలు

నవంబర్ 4 ప్రభాతవాస్తంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రానికి చెందిన రాసమల్ల శివ స్వామి తన స్వగృహంలో పనిచేసుకుంటూ ఉండగా అకస్మాత్తుగా కోతుల గుంపు మంగళవారం దాడి చేశాయి. ఈ దాడిలో ఆయన జారీ కింద పడగా తలకు ఇతర భాగాలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కాగా కోతుల దాడిలో గాయపడిన శివ స్వామి ని కాంగ్రెస్ పార్టీ పిసిసి నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ పరామర్శించారు. గత రెండు మూడు నెలలుగా కోతుల దాడులు అధికం అవుతున్నాయని, పలువురు గాయాలపాయాలయ్యారని ఆయన తెలియజేశారు. కోతులు బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అంతటి స్వామి గౌడ్, ఏపూరి శివయ్య, రాసమల్ల వీరయ్య తదితరులు ఉన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి ఒకరు మృతి

### తంగడపల్లి గ్రామంలో విషాదం

చౌటుప్పల్, నవంబర్ 4 ప్రభాతవార్త





చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామ సమీపంలోని తంగడపల్లి చెరువు నిండి అలుగు బారుతుండడంతో చెరువు ను చూడడానికి మరొకరితో కలిసి వెళ్లిన గ్రామానికి చెందిన సామకూర రాజయ్య (53) ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి మృతి చెందారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తంగడపల్లి గ్రామానికి చెందిన సామకూర రాజయ్య మరొక వ్యక్తితో కలిసి తంగడపల్లి చెరువును చూడడానికి వెళ్లి కట్టపై నిలబడి చెరువును చూస్తుండగా కాలు జారుపడి చెరులో రాజయ్య పడిపోయారు. వెంట వెళ్లిన వ్యక్తి తెరుకునే లోపు రాజయ్య చెరువులో మునిగిపోయాడు. ఈ విషయాన్ని రాజయ్య వెంట వెళ్లిన వ్యక్తి ఫోన్ ద్వారా గ్రామస్తులకు సమాచారం అందించారు. ఘటనా స్థలంకు చేరుకున్న గ్రామస్తులు రాజయ్య ను చెరువులో నుండి బయటకు తీశారు. కానీ రాజయ్య చెరువులో జారీ పడడం వల్ల చెరువులో ఉన్న బండరాళ్ల దెబ్బ తగిలి మరణించాడు. రాజయ్య మరణ వార్తతో తంగడపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.




## తక్షణమే స్కాలర్షిప్ లు ఇవ్వాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

మిర్యాలగూడ నవంబర్ 4 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ పీజీ కళాశాలకు చెందిన యాజమాన్యం, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలల బంద్ లో భాగంగా మంగళవారం ( రెండవ రోజు) రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి తమ నిరసన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వాలు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు సకాలంలో అందజేయకపోవటంతో యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థుల జీవితాలు సంక్షోభంలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని, పలు కళాశాలలు మూతపడే పరిస్థితులు దాపరిచాయన్నారు. ప్రభుత్వాలు ఆయా సందర్భాలలో ఇచ్చిన హామీలు విస్మరించారని, బకాయి ఉన్న రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని వినతిపత్రంలో కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విజేత కళాశాల యాజమాన్యం అధ్యాపకులు, విద్యార్థులు, విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయతో పాటు వైస్ ప్రిన్సిపాల్ కె మధు, రమేష్, జ్యోతి, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ మేళాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ,నవంబర్ 4 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని నివాస గృహాలు, వాణిజ్య సముదాయాలకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం ఇకపై ప్రతి మంగళ, గురువారాలలో రెవిన్యూ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని రెవెన్యూ విభాగంలో పట్టణ ప్రజలకు సంబంధించిన ఆస్తి పన్ను సమస్యలు పేరు మార్పిడి,పేరు సవరణ,కొత్త ఇంటి నెంబర్ కేటాయింపు, సవరణ తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు రెవిన్యూ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని త్వరితగతిన సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ రమాదేవి



మిర్యాలగూడ నవంబర్ 4 ప్రభాతవార్త

ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిని డాక్టర్ నాయిని దుర్గా రమాదేవి తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ మండలం దొండవారిగూడెంలో ఆవులు, గేదెలకు ఉచిత గాలికుంటు టీకాలు, గర్భకోశ వ్యాధి నివారణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ జి.వి. రమేష్ తనిఖీ చేశారు. ఇప్పటి వరకు మండలంలో 9538 పశువులకు వ్యాధి నివారణ టీకాల వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుగణన సహాయకులు నాగరాజుయాదవ్, మైత్రి నాగరాజ,గ్రామ రైతులు వెంకటయ్య,దొండ యాదయ్య,వీరమళ్ళ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోత యంత్రాల ఏజెంట్ల బారి నుంచి రైతాంగాన్ని కాపాడండి



నేరేడుచర్ల నవంబర్4 ప్రభాతవార్త

వరి కోత యంత్రాల ఏ్నజట్ల పేరుతో రైతులను దోపిడీ చేస్తున్న ఏజెంట్ల నుండి రైతాంగాన్ని కాపాడాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ లుకోరారు. మంగళవారం నేరేడుచర్ల లో వరి కోతలు కోస్తున్న పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడిన సందర్భంగా మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి వరి కోత యంత్రాలను గంటలకు 2500 చెల్లిస్తామని గంటకు వంద రూపాయలు కమిషన్ ఇచ్చే ఒప్పందంతో వరి కోత యంత్రాలు తెచ్చి ఈ ప్రాంతంలో వాతావరణాన్ని చూసి మబ్బుల పట్టి ఉంటే చిన్న చిన్న చినుకులు రాలితే అవాంతం ఒక్కసారిగా గంటకు 3500 నుంచి 4000 రూపాయలు వసూలు చేస్తూ రైతులు నిలువురా దోపిడీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం అతివృష్టి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఒకపక్క మిర్చి తోటలు పత్తి తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని మరోపక్క అతి వర్షాల వల్ల వరి పంట దిగుబడి తగ్గిందని ఇటీవల వచ్చిన మెంథా తుఫాను వల్ల వరి పొలాలు పూర్తిగా పడిపోయాయని పడిపోయిన వరి పొలాన్ని కోయాలంటే ప్రతి ఎకరానికి అదనంగా మరొక అరగంట సమయం ఎక్కువ పట్టడం వల్ల ఖర్చు రెండింతలు అవుతుందని దానికి తోడు వరి కోత యంత్రాల ఏజెంట్ల దోపిడీ ఇవన్నీ కూడా రైతుకు మరింత భారం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు, రైతుల ఇబ్బందులను గమనించి సంబంధిత అధికారులు వరి కోత యంత్రాల ఏజెంట్లను రైతులను వివిధ రాజకీయ పక్షాలను రైతు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలో ఒక ధర నిర్ణయించి ఆధర కంటే మించి ఎవరు వసూలు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను సామాజిక కార్యకర్త మంద భిక్షం తక్కెళ్ళ నాగార్జున ఉన్నారు

# ప్రియుడి వేధింపులతో మహిళ ఆత్మహత్య



నేరేడుచర్ల నవంబర్ 4 ప్రభాతవార్త

ప్రియుడి వేధింపులతో వివాహమై విడాకులు పొందిన మహిళ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల లో జరిగింది, నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ వివరాల ప్రకారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని విద్యానగర్ లోనివాసం ఉంటున్న నల్లగొండకు చెందిన తవుడోజు అనూష (28)కు గత 9 సంవత్సరాల క్రితం వేములపల్లి కి చెందిన దాసోజు జితేందర్ తో వివాహం జరగగా వారికి ఒక కూతురు యోగిసిద్ధి సంతానం కలదు. సుమారు7 సంవత్సరాల క్రితం తన భర్తతో విడాకులు పొందింది 4 సంవత్సరాల క్రితం తన తండ్రి మరణించడంతో నేరేడుచర్ల లోని తన మేనమామ సొల్లేటి సోమాచారి ఇంటి వద్ద ఉంటున్నది. అందాజా సంవత్సరన్నర క్రితం స్థానిక రెడీమేడ్ బట్టల షాపు నందు పనిచేస్తుండగా నరసయ్య గూడెంకు చెందిన నన్నే పంగు మధు అని అతను పరిచయం అయినాడు. అతను గత కొద్ది రోజుల నుండి మృతురాలు వేరే అతనితో మాట్లాడుతున్నదని అనుమానిస్తూ ఆమెను వేధిస్తుండగా అట్టివేదింపులు తట్టుకోలేక ఈనెల 2న మధ్యాహ్నం 2 గంటల సమయంలో తను కిరాయికి ఉంటున్న ఇంట్లో చున్నీతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకోగా, మేనమామ సోమాచారి కి అతని కూతురు చెప్పగా, వెంటనే ఆమెను మిర్యాలగూడలోని మ్యాక్స్ కేర్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ నేడు మృతి చెందినట్లు మృతురాలి మేనమామ సొల్లేటి సోమాచారి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు

# మహిళల రక్షణపై పాలకులు దృష్టి సారించాలి



గరిడేపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :

మహిళల భద్రతపై పాలకలు దృష్టి సారించి మరిన్ని ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని సూర్యాపేట జిల్లా ఐద్వా అధ్యక్షరాలు తంగెళ్ల వెంకట చంద్ర డిమాండ్ చేశారు. గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆలిండియా 14వ మహాసభల పై మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆల్ ఇండియా 14వ మహాసభలు వచ్చే ఏడాది జనవరి 25 నుంచి 28 వరకు హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు సమాన హక్కుల పై, ఆస్తి హక్కు పై చట్టం తీసుకురావడంలో, పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50!! రిజర్వేషన్ల కోసం ఐద్వా పోరాటాలు చేసి సాధించుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. మహిళలపై హింస, అభద్రతాభావం పెరిగిందన్నారు. స్త్రీ పురుష నిష్పత్తిలో తగ్గుతున్న మహిళ సంఖ్య, నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలే సమాజంలో మహిళలకు నష్టం జరిగే పరిస్థితి నెలకొన్నాయన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చాక మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందన్నారు. మేదో వికాసాన్ని, ప్రజాస్వామ్యాన్ని మనువాదం సహించలేకపోతుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లపై ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు నెలకు 2500 అందిస్తామని ప్రకటించి నేటికీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. దీంతోపాటు పింఛన్ పథకాన్ని అమలు చేయడం లేదని, మహిళ ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీ కూడా జమ కావడం లేదని ఆమె తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా ఆడపిల్లల భ్రూణ హత్యలు, పెరుగుతున్న హింస, అణిచివేత కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలను బాలికలను చైతన్యవంతం చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో సెమినార్లు, సరస్సులు, కళాజాత ప్రదర్శనను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యమాలను బలోపేతం చేయాలని, మహిళల హక్కులే మానవ హక్కులుగా రానున్న కాలంలో సంఘటిత పోరాటాలే మార్గమని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెల జ్యోతి, కార్యదర్శి వర్గ సభ్యురాలు సుందరి రమాదేవి, యానాల సుశీల, మహిళా నాయకురాలు భూతం సరిత, ఆవుల సరోజన, ఆవుల సైదమ్మ, పెండెం నాగజ్యోతి, ఆవుల నాగమణి, పెండెం నవ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆరెంజ్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ధర్నా

మెళ్ల చెరువు నవంబర్ 4 ప్రభాతవార్త




కామెర్ల వ్యాధి సోకి విద్యార్థుల మృతికి కారణమైనఆరెంజ్ స్కూల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారంమండల సీపీయం శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మండల విద్యాధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీయం సీఐటీయూ డీ వై ఎఫ్ ఐ మండల బాధ్యులు వీ సైదులు , ఆదినారాయణ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య.. సినిమా షూటింగ్

ఖమ్మం కల్చరల్ నవంబర్ 4 ప్రభాతవార్త:

పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూ టింగ్ ఆరంభ వేడుకకు హాజరు కావాల్సిందిగా కోరారు. గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు.




## సమర్థవంతంగా గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు



నేరేడుచర్ల నవంబర్ 4 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లాలో గాలి కుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా పశువైద్యాధికారి డి శ్రీనివాసరావు అన్నారు మంగళవారంనేరేడు చర్ల మండలంమేడారం గ్రామంలో పశువుల గాళికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణకు ఉచితంగా అందిస్తున్న టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,టీకా కార్యక్రమం నిర్వహణ విధానాన్ని, పశువుల నమోదు ప్రక్రియను, టీకా సరఫరా, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు.పశువుల ఆరోగ్యం రైతు ఆర్థికాభివృద్ధికి మూలం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి నరేష్ గోపాలమిత్రలు భుజంగరావు, సాయి కృష్ణ పశు వైద్య సిబ్బంది స్వప్న, వంశీ కృష్ణ మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్ళచెర్వు నవంబర్ 04 ప్రభాత వా



స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంములో కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా, మంగళవారం హనుమా చాలీసా పారాయణములు తమలపాకులతో అర్చనలు, అభిషేకములు ఘనంగా జరిగాయి. శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ దుర్గాదేవి, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆకాశ దీపోత్సవములు అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్ధనలు గోమాతకు పూజలు దైవ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికీ కామెర్ల వ్యాధి పరీక్షలను నిర్వహిస్తాం

మేళ్ళచెరువునవంబర్ 04ప్రభాత వార్త



మేళ్లచెరువులోని ఆరెంజ్ స్కూల్లో విద్యార్థులందరికీ కామెర్ల పరీక్షలు నిర్వహిస్తామని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జయ మనోహరి అన్నారు,స్థానిక ఆరెంజ్ స్కూల్ లో కామెర్ల వ్యాధితో మృతి చెందిన శాగంరెడ్డి సుజిత్ రెడ్డి మృతి పట్ల మంగళవారం ఆమె పరిశీలించి కుటుంబాన్ని పరామర్శించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీశైలం డాక్టర్ సతీష్ గౌడ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కపాస్ కిసాన్ యాప్‌తో రైతులకు ఇబ్బందులు

### స్లాట్ క్యాన్సిలేషన్ ఆప్షన్ లేక అవస్థలు

ఆలేరు, నవంబర్ 4, ప్రభాతవా

రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన పత్తి పంటలు అటు వర్షాల దెబ్బకు, ఇటు దళారుల ప్రభావానికి చిక్కుకుని తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. నెలరోజులుగా పత్తి నిల్వ ఉంచి విక్రయానికి అవకాశం లేక ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు రోజుకు సుమారు 50 స్లాట్ బుకింగ్‌లు చేసుకుంటున్నప్పటికీ, మిల్లులకు పత్తి తరలింపులు సరిగా జరగకపోవడంతో కేవలం 20 మంది రైతులు మాత్రమే ఈ సదుపాయాన్ని సద్వినియోగం





చేసుకుంటున్నారు. స్లాట్ బుకింగ్ క్యాన్సి లేషన్ ఆప్షన్ లేకపోవడం వల్ల రానివారి స్థానంలో కొత్త రైతులకు స్లాట్ బుకింగ్ అవకాశం లభించడం లేదని అధికారులు వెల్లడించారు. దీనివల్ల కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం జరుగుతుందని, అధికారులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడం వల్ల, యాప్ సదుపాయాలను సమయానికి వినియోగించుకోలేకపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా రైతు కుండే సంపత్ మాట్లాడుతూ, మేము శ్రమించి పండించిన పత్తిని తేమ శాతం పేరుతో తిరస్కరించకుండా, ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి. ఎకరం 7 క్వింటాళ్లు పరిమితి విధించడం సరైంది కాదు అని, పాత పద్ధతిలోనే 12 క్వింటాలను కొనుగోలు కొనసాగించాలని, రైతుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

# 4లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

రాజాపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :

సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే ఉప్పసహరించు కోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాజపేట మండలం బేగంపేట గ్రామంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం బహుపేట వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తూ కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం ప్రతి కార్మికునికి నెలకు 26 వేలు మరియు కనీస పెన్షన్ నెలకు రూ 5 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షి ంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి, స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఫ్రీ బస్సు తో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ప్రభుత్వమే వంట గ్యాస్ మరియు నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని, ఆటో మరియు హమాలీ



కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన చిగుర్ల లింగం గారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు మూల పోచయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాహుపేట వెంకటయ్య, ఆకుల శ్రీశైలం, జమాచెట్టు వెంకటేష్, పెద్దోళ్ల సంతోష్, ఒగ్గు కరుణాకర్, రేణుక, కనకవ్వ, అంజయ్య,

# తక్కువ పెట్టుబడి, ఎక్కువ పాల దిగుబడి కోసం రైతుల కృషి చేయాలి

రాజాపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:

తక్కువ శ్రమ పెట్టుబడి ఎక్కువ పాల దిగుబడి కోసం రైతులు కృషి చేయాలని మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి రైతు సోదరులందరూ పాడిపశువులకు, దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలని, గాలికుంటు వ్యాధి వలన ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. ఆవుల్లో గేదెల్లో ఈ వ్యాధి వలన పాల




ఉత్పత్తి తగ్గి, నోటిలో, నాలుక మీద పుండ్లు ఏర్పడి చోంగ కారడం, మేత తినకపోవడం, జ్వరంతో బాధపడడం, కాలి గిట్టల మధ్య చెడిపోవటం, వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నపుడు చీము పట్టి కుళ్ళిపోవటము, చూడు గేదెలు, ఆవులు ఈడ్చుకుపోవడం, పనిచేసే ఎద్దులు, కోడెదూడలు పని చేసే సామర్థం తగ్గిపోవడం జరుగుతుందని వివరించారు. రైతు సోదరులందరూ పప్పు జాతి పశుగ్రాసాలు దశరథ గడ్డి, స్టైలో, జనుము, అలసంద, పిల్లిపెసారా, సాగు తో మాంసకృతులు, ఖనిజ లవణాలు కాల్షియము, ఫోసఫొరస్ విటమినులు అధికముగా ఉండటం వలన రోగ నిరోధక శక్తి పెరుగునని, దీనితోపాటు దాణ ఖర్చు తగ్గి, పాల ఉత్పత్తి పెరిగి రైతుకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు ఉదయకుమార్, పశు వైద్య సిబ్బంది కల్నే రవి, కే. సిద్దులు, తిప్పర్తి శ్రీకాంత్, అజయకుమార్ పాడిరైతులు పాల్గొన్నారు.




# సత్రం, ఆలయ అధ్యక్షులు వెంకట నరసయ్య కు సత్కారం

యాదగిరిగుట్ట, నవంబర్ 4, ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్ర సంఘం, లోటస్ టెంపుల్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బెజూగం వెంకట నరసయ్యను మంగళవారం యాదగిరిగుట్ట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోకల రవీందర్ శాలువాతో సత్కరించి అభినందించారు. వెంకట నరసయ్య ఆధ్వర్యంలో లోటస్ టెంపుల్ 12వ, వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరగాలని, తమ వంతు సహకారం కూడా ఉంటుందన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ౖనరసింహస్వామి వారి దర్శనానికి వచ్చే రెండు రాష్ట్రాల ఆర్యవైశ్యులకు సత్రము టెంపుల్ ద్వారా మరిన్ని సేవలు అందించాలని కోరారు.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉన్నతాధికారుల పదవి మార్పులు లేవా...?

### ఒకే పదవిలో తిష్టవేసుకున్న అధికారులు..

. యాదగిరిగుట్ట, నవంబర్ 4, ప్రభాతవార్త:

దేవస్థాన కార్యాలయంలో, ఆలయంలో, ప్రోటోకాల్ కార్యాలయంలో మార్పులు చేర్పులు జరగవా...? తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ౖనరసింహ స్వామి వారి దేవస్థానంలో ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతున్న అధికారులు ఒకే పదవిలో ఏళ్ల తరబడి కొనసాగుతూ కుర్చీలో తిష్టవేసుకుని కూర్చుండిపోయారు. దేవస్థాన ప్రధాన కార్యాలయంలో, ఆలయంలో, ప్రోటోకాల్ కార్యాలయంలో ఒకే పదవిలో ఏళ్ల తరబడి కొనసాగుతూ తోటి ఉద్యోగులకు అవకాశం లేకుండా చేస్తు లబ్ధి పొందుతున్నారు. గతంలో ఈవో రఘుపతి హయాంలో ప్రధాన కార్యాలయము, ప్రధాన ఆలయంలో పనిచేస్తున్న అధికారులకు మార్పులు చేర్పులు ఉండేవి. ఆ తర్వాత ఎన్నడూ పదవులలో మార్పులు చేర్పు జరిగినా దాఖలాలు లేకుండా పోయాయి. మొన్నటికి మొన్న ఈవోగా విధులు నిర్వర్తించిన భాస్కర్ రావు కొన్ని మార్పులు చేర్పులు చేయగా ఆతరువాత యధాస్థానంలో కొనసాగడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలాగే కొనసాగితే దేవస్థానంలో పనిచేసే తోటి ఉద్యోగులకు అవకాశాలు దక్కవనే వాదనలు ఆలయ ఉద్యోగుల మధ్య మెదులుతున్నాయి. ఈ విషయంలో మార్పులు చేర్పులు చేయడం వల్ల దేవస్థాన ప్రతిష్టకు భంగం కలగకుండా ఉంటుందని అంతేకాకుండా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందే అవకాశం ఉంటుందని స్థానికుల వాదన. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గుర్తించి ప్రధాన కార్యాలయం, ప్రధాన ఆలయం, ప్రోటోకాల్ కార్యాలయంలో ఉద్యోగుల

### హరీష్ రావును పరామర్శించిన బిసి నేత జూకంటి



రాజాపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మంగళవారం హైదరాబాదులో హరీష్ రావుని కలిసి పరామర్శించారు. హరీష్ రావును పరామర్శించిన వారిలో బిఆర్ఎస్వి జిల్లా నాయకులు మోత్కుపల్లి నవీన్ కుమార్, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి జానకి రాములు, బిఆర్ఎస్ నాయకులు తాడూరి రవి, భూపతి బాలకిషన్ లు ఉన్నారు.

# రెడ్డిగట్టి శేషయ్య 18 వ వర్ధంతి వేడుకలు

మోటకొండూర్, నవంబర్ 04, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో కామ్రేడ్ అమరజీవి రెడ్డిగట్టి శేషయ్య 18 వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూ నిస్టు ఉద్యమాన్ని బలోపేతానికి కృషి చేస్తూనే పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ప్రతి నిత్యం పేద ప్రజలతో కలిసిపోరాటాలు సాగిం చిన నాయకుడని అన్నారు.

రెడ్డి గట్టు శేషయ్య ఆనాడు హైదరా బాద్ నిజాం నవాబ్ కు భూస్వాములకు జాగిర్దారులకు ప్యూడల్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్య మాలు పోరాటాలు చేస్తూ ఈ ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూర్, భువనగిరి ప్రాంతాలలో బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో కొరియర్ గా పని చేస్తూ ఈ ప్రాంతంలో భూస్వా ములు ఆగడాలను పేద వర్గం పైన చేస్తున్నటు వంటి హింసాత్మకమై నటువంటి చర్యలకు వ్యతిరేకంగా దాడులకు వ్యతిరేకంగా భూ కబ్జాలకు వ్యతిరేకంగా పేద ప్రజ లందరినీ చైత న్యపరచి ఈ ప్రాంతంలో ఉన్నటు వంటి నిజాం నవాబు జాగీర్దార్ అయినటువంటి చోటోమీయా పై పేద ప్రజలను సంఘటి తం పరుస్తూ ఉద్యమాన్ని నడిపినటు వంటి గొప్ప నాయకుడు రెడ్డి గట్టు శేషయ్య అని కొనియాడారు మోట కొండూర్ ప్రాంతంలో మా లుగడ్డ 950 సర్వే నెంబర్లు ఇల్లు లేని పేద వర్గాలకు ప్రతి ఒక్కరికి ఇళ్లస్థలాలను కబ్జాలు పెట్టి ఇంటి నిర్మా ణాలను అదేవి ధంగా 549 సర్వే నెంబర్లలో పేద కూలి జనాల ను చైతన్య పరుస్తూ భూమిలేని వారికి భూములను కూడా పంచి ఇవ్వడం జరిగిందని వారు సేద్యం చేస్తూ జీవనాన్ని కొనసాగించే విధంగా ఈ ప్రాంతం లో ఉన్న చోటా మియాబాయ్ పై పోరాటం సాగించిన నాయకుడని అన్నారు.

ఈ కార్యక్ర మం లో ,మండల సిపిఐ మండల కార్య దర్శి గాదేగాని మాణిక్యం, ఆ లేటిబాల రాజు, కార్యవర్గ సభ్యులు బీరకా యల మల్లేష్, సుదగాని వెంకన్న, పల్లె శ్రీనివాస్, గాజుల స్వామి, జూలకపల్లి వెంకటేష్, ఎండి అజీ మస్తాన్గా, గోట్టి పాముల సునీల్ కుమార్, ఎం.డి గుంశీ, ఎత్తరి యా దగిరి, బీరకాయల మల్లేష్, బీరకాయల నరసింహా, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి చాటుకోవాలి

కొత్తగట్టు మల్లయ్య.

*తిరుమలగిరి నవంబర్ 4 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలోని పూలే అంబేద్కర్ చౌరస్తాలో సామాజిక తెలంగాణ మహాసభ మరియు బహుజన కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్ సభా అధ్యక్షతలో ఏర్పాటుచేసిన బిసి రిజర్వేషన్ సాధన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ , ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమాల ఉపాధ్యాయులు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సబండ కులాలు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలంతా ఏకమై బహుజన సమాజమంతా మేల్కొని ముక్తకంఠంతో విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ప్రత్యేక తెలంగాణ పోరాట స్ఫూర్తితో మరొక ఉద్యమం చేస్తామని ఆయన తెలియజేశారు.త్వరలోనే బీసీల రిజర్వేషన్ సాధనకై తిరుమలగిరి కేంద్రం నుండి మరో ఉద్యమాన్ని మొదలుపెడతామని ఉద్యమ కార్యచరణ ఇస్తామని బీసీలంతా ఏకమై మొత్తం బహుజన సమాజాన్ని కలుపుకొని తిరుమలగిరి కేంద్రంగా చేసే ఉద్యమం తెలంగాణ రాష్ట్రానికి దిక్సూచి లాగా ఏర్పాట అయ్యేలా ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పులిమామిడి సోమన్న పులిమామిడి బిక్షం, పద్మశాలి సంఘం నాయకులు చింత కింది సోమనారాయణ చింతకింది మురళి, గౌడ సంఘం నాయకులు మన ఆలోచన సాధన సమితి తిరుమలగిరి మండల కన్వీనర్ గిలకత్తుల రాము గౌడ్, పూసల సంఘం నాయకులు చేను శ్రీనివాస్, యాదవ సంఘం నాయకులు పయ్యాముల వెంకన్న , మైనార్టీ నాయకులు ఎండి రెహమాన్ అలీ, ఎండి ఖాసిం ,బీసీ సంక్షేమ సంఘం నాయకులు వంగరి బ్రహ్మం,ముదిరాజు సంఘం నాయకులు భైరబోయిన వెంకటేశ్వర్లు, మున్నూరు కాపు సంఘం నాయకులు పసునూరి శ్రీనివాస్, ఆలేటి శంకర్, గట్టు నర్సింగరావు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తగట్టు రాజు, కొత్తగట్టు యాదగిరి, ఉపేందర్, బలిజ సంఘం నాయకులు ఆరాని సోమరాజు, శాలివాహన సంఘం నాయకులు పాలబిందెల మహేష్, బైండ్ల సంఘం నాయకులు కడియం సంజీవ, భైరబోయిన వెంకటేశ్వర్లు, పుల్లయ్య, అశోక్, వనగండ్ల నరేష్, సొల్లేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సూర్యాపేట ఎస్పీ క్షేత్రస్థాయి పరిశీలన

*జాజిరెడ్డిగూడెం, నవంబర్ 04 (ప్రభాత వార్త)*

:జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సూర్యాపేట జిల్లా పోలీసులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ నర్సింహా, ఐపీఎస్ మంగళవారం సూర్యాపేట-జనగామ 365బీ జాతీయ రహదారిపై అర్వపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాద స్థలాలు మరియు బ్లాక్ స్పాట్లను పరిశీలించారు.అర్వపల్లి వై జంక్షన్ వద్ద ప్రమాద స్థితిగతులను పరిశీలించి, కారణాలను అడిగి తెలుసుకున్న ఎస్పీ గారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎస్పీతో పాటు డీఎస్పీ ప్రసన్నకుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, రోడ్డు అథారిటీ సిబ్బంది పాల్గొన్నారు. పరిశీలనలో భాగంగా అడవివెంల ఎక్స్ రోడ్, తిమ్మాపురం, అర్వపల్లి జంక్షన్ ప్రాంతాల్లో రోడ్డు పరిస్థితులను పరిశీలించి సూచనలు అందించారు.ఎస్పీ నర్సింహా



మాట్లాడుతూ వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. రోడ్డు భద్రత కోసం లైటింగ్ సదుపాయాలు, సీసీ కెమెరాలు, బారికేడ్లు, డైవర్షన్ బోర్డులు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అర్వపల్లి ఎస్సై ఈట. సైదులు, ఎంపీడీఓ గోపి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, వాహనదారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ


*..నూతనకల్..04 ప్రభాతవార్త..*

ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులలో అవకతవకలు, లోటుపాట్లను గుర్తించేందుకే ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డిఆర్డిఓ శిరీష అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 జరిగిన ఉపాధి హామీ పనులపై 17 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 8 వర్కులకు జరిగిన 5 కోట్ల విలువైన పనులకు గాను 43 వేల రూపాయలు రికవరీ చేసినట్లు, సంబంధిత అధికారులకు 5000 రూపాయలు పెనాల్టీ వేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ లచ్చిరాం నాయక్, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ ఆశాలత, ఎంపీడీవో సునీత ఎస్ఆర్పిలు, ఏపీవో, డిఆర్పిలు,ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

*..నూతనకల్..04 ప్రభాతవార్త..*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిధిలోని యడవల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాలలను మండల తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీతతో కలిసి మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా నెలవారిగా వచ్చే స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.నిలువ ఉన్న స్టాకుని శుభ్రంగా ఉన్న ప్రదేశాలలో ఉంచవలనని సూచించారు.సన్న బియ్యం వండుతున్నారా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరియైన మెనూ ప్రకారం భోజన సదుపాయం కల్పించాలని ఉపాధ్యాయులకు నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

*తుంగతుర్తి . నవంబర్ 4.|ప్రభాతవార్త..*



మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బిజెపి సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా నీట మునిగిన పంట పొలాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం తుంగతుర్తి ,వెలుగుపల్లి రోడ్డు లో ఉన్న వర్షాలకు పాడై పెద్ద గుంతలు ఏర్పడడంతో స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు.కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం కాకుండా వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,పత్తి రైతు లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన వారు వచ్చినప్పుడల్లా రోడ్లను బాగు చేస్తామని చెప్పడం తప్ప, ఎక్కడ వాటిని ఆచరణలో పెట్టిన పాపన పోలేదని దుయ్యబట్టారు. గతంలో ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సంకి కనేని వెంకటేశ్వరరావు హయాంలో వేసిన రోడ్లు తప్ప గతంలో పరిపాలించిన కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఒక్క రోడ్డును కూడా వేయలేదని మండిపడ్డారు. గుంతల మయంగా ఏర్పడిన ఈ రోడ్డులో వాహనదారులు వెళ్లాలంటే నరకాన్ని చూస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఈ రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, యల్లబోయిన భిక్షం, రఫీక్, సుధాకర్, సాయికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు

.ప్రమాదాల నివారణకు గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం.

.నరసింహ ఎస్పీ



*తిరుమలగిరి నవంబర్ 4 ప్రభాతవార్త*

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుని ముందుకు వెళుతుందని దీనిలో భాగంగా మంగళవారం నాడు నాగారం సర్కిల్ పరిధి సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రోడ్డు ప్రమాద స్థలాలను మరియు బ్లాక్ స్పాట్స్ తిరుమలగిరి ఎక్స్ రోడ్డు, తొండ గ్రామం, జిబి తండ స్టేజి, ఫాతిమా స్కూల్, ఫనిగిరి, దీ కొత్తపల్లి, అడవివెంల్ల రోడ్, తిమ్మాపురం, అర్వపల్లి జంక్షన్ లను డిఎస్పి ప్రసన్నకుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు రోడ్డు అథారిటీ సిబ్బందితో కలిసి ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోడ్డు భద్రత కమిటీలకు పలు సూచనలు సలహాలు అందించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి క్షేత్రస్థాయిలో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తిరుమలగిరి మండలంలో ఉన్న తొండ , వెలిశాల మామిడాల గ్రామాల్లో ప్రమాద స్థలాలను గుర్తించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు, స్థానిక ఎస్సైలు, సిహెచ్ వెంకటేశ్వర్లు తిరుమలగిరి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్, మున్నీరుహాలీ నేషనల్ హైవే ప్రాజెక్టు మేనేజర్ రమేష్ బాబు ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు శుభ పరిణామం

*నాగారం నవంబర్ 4 (ప్రభాతవార్త.*



విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ లో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పిల్లలు మానసిక శారీరకంగా దృఢంగా ఉండాలంటే మంచి మీరు వాతావరణం అతి ముఖ్యమని పేర్కొన్నారు విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినందుకు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి చంద్రబాబు ఫౌండేషన్ సిఈ వెంకటేశ్వరరావు టెక్నీషియన్ నాగరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీరు పట్టణంలో ఆగకుండా పక్కా ప్రణాళికలు

*చౌటుప్పల్, నవంబర్ 4 (ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలో ఎంత పెద్ద వర్షం వచ్చిన వరద నీరు, డ్రైనేజీ నీరు ఎక్కడ ఆగకుండా పక్కా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి తదితర అధికారులు, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. చౌటుప్పల్ పట్టణంలోని ఊర చెరువు వర్షం నీటికి నిండి అలుగుబోయడంతో జాతీయ రహదారి వెంట సర్వీస్ రోడ్డుపై నుంచి పారుతున్న వరద నీరును ఎమ్మెల్యే స్వయంగా తిరిగి పరిశీలించారు. వలిగొండ రోడ్డులో లోతట్టు ప్రాంతాలు నీట మునగకుండా వరద నీరును పరిశీలించి, నీటిని మళ్ళించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అధిక వర్షాలతో చెరువులన్ని నిండుకుండలా మారి పడ్డ చినుకు పడ్డట్లే వరద



రూపంలో కిందికి వస్తుందని, చెరువులు నిండిన తర్వాత వచ్చే వరదతో గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎడమ వైపు ఉన్న ప్రాంతమంతా వారం రోజులపాటు నీటిలోనే ఉండేదన్నారు. ఈ వరద ముప్పును ముందే ఊహించి ఈసారి పెద్దగా వరద రాకుండా డైవర్షన్ చేసామన్నారు. నేషనల్ హైవే అథారిటీ సర్వీస్ రోడ్ పక్కన డ్రైన్ నిర్మించడం వల్ల కాలనీలలో పడిన భారీ వర్షాల నీరు కిందికి రాకుండా డ్రైన్ అడ్డంకిగా మారిందని, దీంతో సర్వీస్ రోడ్డుపై వరద నీరు చేరిందన్నారు. నేషనల్ హైవే అథారిటీ కేవలం రోడ్డు పైన పడిన వర్షపు నీరు వెళ్లడానికి సరిపడా మాత్రమే సైడ్ డ్రైను ఏర్పాటు చేసి నందున చెరువు అలుగు నీరు అందులో పట్టక బయట నుండి ప్రవహిస్తుంది అన్నారు. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా కూడా ఎటువంటి వరద ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బు రాజు గౌడ్, కొయ్యడ సైదులు గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, సుర్వి నరసింహ, పాక చిరంజీవి యాదవ్, బత్తుల విప్లవ్ కుమార్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, బొడిగె బాలకృష్ణ, సందగళ్ళ సతీష్, ఊడుగు రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# జనగణన జాగ్రత్తగా నిర్వహించాలి తాసిల్దార్

*నవంబర్ 4 ప్రభాతవార్త తిప్పర్తి*



పైలెట్ పద్ధతిలో ముందుగా చేపట్టనున్న జనగణ ను జాగ్రత్తగా నిర్వహించాలని తిప్పర్తి తాసిల్దార్ ఆర్ రామకృష్ణ అన్నారు. జనగణన కోసం తిప్పర్తి లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ ముగింపు సందర్భంగా మాట్లాడుతూ 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా



తెలంగాణ రాష్ట్రంలో మూడు ప్రాంతాలను పైలట్ పద్ధతిలో ముందస్తుగా జనాభా లెక్కల ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. తిప్పర్తి మండలంలో మామిడాల. ఇండ్లూరు .సర్వారం .తిప్పర్తి జంగారెడ్డిగూడెం. గ్రామాలలో జనగణ చేయనున్నట్లు తెలిపారు తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనగణ నిర్వహిస్తున్నందున తప్పులు లేకుండా చేయాలన్నారు. ఈనెల 15 నుంచి 30 వరకు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ద్రోణార్జున. సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్. తదితరులు ఉన్నారు

# పి,డి,యస్ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి.

*నవంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

10,11,12 తేదీల్లో జరిగే శిదీళీగీ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో మహాసభ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శిదీళీగీ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే మాట్లాడుతూ చారిత్రాత్మక పోరాట వారసత్వం ఉన్న శిదీళీగీ రాష్ట్ర మహాసభలు ఉద్యమాల కేంద్రం వరంగల్ జిల్లాలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్య పేదలకు మరింత దూరం అవుతుందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా నేటికీ విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందకుండా ప్రభుత్వాలు తమ విధానాలను రూపొందించుకుంటున్నాయన్నారు. పాలకులు కార్పొరేట్, పెట్టుబడేదారులకు ఊడిగం చేసేందుకే ప్రభుత్వాలను నడుపుతున్నాయన్నారు.. జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్ శ్రీపాద శ్రీహరి రంగవల్లి కోలాశంకర్ చేరాలు లాంటి ఎందరో విద్యార్థి అమరవీరుల త్యాగంతో పురుడోసుకున్న పిడిఎస్యు సంస్థ విద్యార్థుల ఉద్యమాన్నీ తీవ్రతరం చేయాలని ఆకాంక్షి   ంచారు. మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కనీసం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ కూడా విద్యార్థులకు ఇవ్వకుండా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. పి డి ఎస్ యు వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, పి డి ఎస్ యు రాజేందర్, బాలరాజు, బండి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

## .ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య.

*ప్రభాతవార్త సుబేదారి :*

సోమవారం రోజు హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీలో ఈ నేల 23న జరిగే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పోస్టర్ ను కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఐఐటి, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఈ నేల 23న దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అర్హులని అన్నారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ టెస్ట్ వ్రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2.50 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ ఐఐటీ, నీట్ వరంగల్ సెంటర్ నుండి కూడా మోషన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మొదటి ర్యాంక్ విద్యార్థికి ల్యాబ్ టాప్ రెండవ ర్యాంక్ సాధియించిన విద్యార్థి కి టాబ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. కావున ఈ మంచి అవకాశాన్ని ఈ సంవత్సరము 10వ తరగతి చదువుతున్న స్టేట్, సిబిఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, ఏజీఎం శనిగరపు సుమన్, ఏవో తాళ్లపెల్లి రమేష్, పాక నాగరాజు, రచ్చ కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సురేందర్, తాళ్లపెల్లి వెంకట్, రావుల రవీందర్, ఒంటెరు మనోహర్, బోడ సంతోష్, జి. అనిల్, రంజిత్, కాలేజీ సిబ్బంది లక్ష్మణ్, మోనిక, ఉమ తదితరులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ వార్త



# వైష్ణవ, శైవ ఆలయాల్లో కార్తీక దీపారాధనోత్సవాలు

## కనువిందు చేయనున్న జ్వాలా తోరణాలు

*(పరకాల ప్రభాత వార్త)పరకాల*

డివిజన్ వ్యాప్తంగా బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. కార్తీక పౌర్ణమి రోజు దీపం వెలిగిస్తే తెలిసి తెలియక చేసిన పాపాలు హరించిపోతాయని ప్రతీతి. ఇందుకోసం పత్తి (దూది)తో వత్తులను సిద్ధం చేసుకొని మహిళలు ప్రమిదలలో ఆవు నెయ్యి కానీ నూనె కాని వేసి ఆలయాల్లో దీపాలను వెలిగిస్తారు. మరికొందరు ఉసిరికాయల మీద దీపాలను వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి రోజురాత్రి పలు నివాసాల   నోములు, వ్రతాల ను నిర్వహించనున్నారు. స్థానిక భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయం, శివాలయం భక్తాంజనేయ స్వామిఆలయం, దక్షి   ణముఖ ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాస పూజలతో పాటు దీపారాధన ఉత్సవాలు కొనసాగుతుండగా ఆలయ నిర్వాహకులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేసేందుకు ఏర్పాట్లు చేపట్టారు. కుంకుమేశ్వస్వామి ఆలయంలో ఏటా జ్వాలాతోరణం చేపడుతుంటారు.

# వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సీఐ క్రాంతికుమార్

*పరకాల నవంబర్ 4 (ప్రభాత వార్త)*

విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉండడం పట్ల పరకాల ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రయాణ సమయంలో జాగ్రత్త వహించాలని పరకాల సిఐ క్రాంతికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిరక్ష   ్యంగా వ్యవహరి ంచరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు,ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు,వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు.పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని,బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు.

# నకిలీ విత్తనాలపై ఏడిఏకు వినతి పత్రం

*పరకాల నవంబర్ 4 (ప్రభాత వార్త)*

జిల్లాలో రైతులు నకిలీ విత్తనాలకు బలికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు పరకాల వ్యవసాయ అభివృద్ధి అధికారి (ఏడీఏ) కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కొన్ని పేరు లేని కంపెనీలకు చెందిన దళారీలు గ్రామాలకు చేరుకుని అధిక దిగుబడులు వస్తాయని చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలకు ప్రభుత్వ అనుమతి, రిజిస్ట్రేషన్ లేకుండానే రైతులకు విత్తనాలు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ఇలాంటి విత్తనాలు వాడితే రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూడవలసి వస్తుందన్నారు. రైతులు ప్రభుత్వ గుర్తింపు ఉన్న కంపెనీల విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. అవసరమైతే ముందస్తు ఒప్పందాల ద్వారా పంట సాగు చేయాలని కిషన్ రావు సూచించారు.తుఫాను కారణంగా ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులు మళ్లీ మొక్కజొన్న పంట సాగు చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, నకిలీ విత్తనాలు అందితే పరిస్థితి మరింత దయనీయమవుతుందని ఆయన హెచ్చరించారు.జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు పూర్తి సమాచారం అందించాలని సమితి అధికారులు ఏడీఏను కోరారు. ఇక ఈ కార్యక్రమంలో నాగూర్ల రాజీవ్, మోడే మోహన్ రావు, బాసిడి బాపూరావు,జుంక జువ్వ రవి ,రైతు రక్షణ సమితి సంఘం రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య విద్య ఆసక్తి, ఆరోగ్యం పై శ్రద్ధ పెంచడానికి మెడ్ ఎక్స్ 2025 దోహదం

*సూర్యాపేట టౌన్, నవంబర్ 04, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు నవంబర్ 3,4 వ తేదీలలో జరిగిన మెడ్ ఎక్స్ 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలల నుంచి , ఫార్మసి , నర్సింగ్ కాలేజ్ ల నుండి 6000 వేల మంది విద్యార్థులు పాల్గొని మెడికల్ కాలేజ్ నందు ఏర్పాటుచేసిన వివిధ విభాగాలను సందర్శించారని సూర్యాపేట మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జయలత అన్నారు. నార్మల్ డెలివరీ ఎలా చేయాలి, పాముకాటుకి, కుక్క కాటు గురైన వారికి ఎటువంటి అందించాలి, పురుగుమందులు తాగిన వారికి ఎటువంటి ప్రాథమిక చికిత్స అందించాలి అనే విషయాలను విద్యార్థులకు అర్ధం అయ్యే విధంగా తెలియజేశామని చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో గురైన వారికి తక్షణమే ఎటువంటి వైద్యం అందించాలనే విషయాల మీద ప్రాక్టికల్ గా అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు వైద్య రంగం పట్ల ఆసక్తి కనపరచటానికి మెడ్ ఎక్స్ 2025 ఎంతగానో తోడ్పడిందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారని ఆమె



తెలిపారు. డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల ఎటువంటి నష్టం జరుగుతుంది, ఇంకా ఈ మెడికల్ ఎగ్జిబిషన్ లో పలు వైద్య విభాగాల విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్లు చిన్నం గీత, అనాటమీ విభాగ అధిపతి ఎం కృష్ణయ్య, శ్రీకాంత్, బొల్లంపల్లి బాబురావు, జటావత్ వెంకట దుర్గా శివప్రసాద్, నిషాణం గురు రాజ్, తరుణి, జిమియా, ఈశ్వరమ్మ, జల్లి పద్మజ, బుక్కె ఆనంద్ కుమార్, పారుపల్లి సతీష్, అరుణ కుమారి, శ్రీకాంత్ బట్, రాధిక, పద్మావతి, జమీమా, ఈశ్వరమ్మ, రఘురామిరెడ్డి, అర్చన, యశ్వంత్, కిరణ్మయి, వివాస్వన్, సూపరింటెండెంట్ ఈశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ నుండి గుంటూరుకు బస్సు పునః ప్రారంభం.

*తిరుమలగిరి నవంబర్ 4 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం ప్రజలకు గుడ్ న్యూస్.. యధావిధిగా బోధన్ గుంటూరు బస్... ఎన్నో సంవత్సరాల నుండి ఈ ప్రాంతం కూడా వెళ్తున్న బోధన్ గుంటూరు బస్ గత కొద్దీ నెలలుగా బంద్ అయింది... అయితే సోమవారం రాత్రి నుండి యధావిధిగా ఈ బస్సు నడువ నుంది...బోధన్ నుండి వచ్చే బస్సు తిరుమలగిరి కి రాత్రి 11.30 గంటలకు...గుంటూరు నుండి వచ్చే బస్సు తిరుమల గిరి కి రాత్రి 11 గంటలకు రానుంది. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. గతంలో ఈ బస్సు కరోనా సమయంలో బంద్ కావడంతో జనగాం దేవరుప్పుల తిరుమలగిరి అర్వపల్లి సూర్యాపేట ప్రజలకు రాకపోకలకు రాత్రి సమయంలో ఇబ్బందికరంగా ఉండేది ఈ బస్సులో పున ప్రారంభించడంతో ప్రయాణికులకు అన్నివేళలా సౌకర్యంగా ఉంటుందని ఇట్టి అవకాశాన్ని ఈ ప్రాంతాలలో బయలుదేరే ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆర్టీసీ వారు తెలిపారు.

## గీత కార్మికుల హక్కుల సాధనకు మండల కమిటీ ఎన్నిక



*జాజిరెడ్డిగూడెం, నవంబర్ 4 (ప్రభాత వార్త)*

:జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో మంగళవారం నాడు కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశానికి సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు హాజరై నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బత్తుల జనార్ధన్ గౌడ్ అధ్యక్షత వహించగా, పోలిశెట్టి సైదులు గౌడ్ మండల అధ్యక్షుడిగా, శిగ వెంకన్న గౌడ్ ప్రధాన కార్యదర్శిగా, కమ్మంపాటి సాంబయ్య గౌడ్ గౌరవాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నుకున్న నాయకులు మాట్లాడుతూ !! కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని, పెండింగ్‌లో ఉన్న ఎక్స్రేషియా, పెన్షన్లు, బైకులు, సేఫ్టీ మోకులు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను సొసైటీలు ఉన్న అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయాలని, సూర్యాపేటలో నీరా ప్రాజెక్ట్ స్థాపించి యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 28న సూర్యాపేటలో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి ఒక్కో ఇంటి నుండి ఒక్కో మనిషి – ఊరు మొత్తంగా" పాల్గొనాలని పిలుపునిచ్చారు. తమ ఎన్నికలో సహకరించిన సూర్యాపేట జిల్లా మరియు మండల కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెంటగాని రాజీవ్ గౌడ్, బిక్కి రమేష్ గౌడ్, సహాయ కార్యదర్శి కుంభం గణేష్ గౌడ్, సభ్యులు మాదగాని శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి నాగరాజు గౌడ్, పొడిశెట్టి నవీన్ గౌడ్, కుంభంపాటి వెంకటయ్య, పలస భద్రయ్య గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శిగ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

*జాజిరెడ్డిగూడెం నవంబర్04(ప్రభాతవార్త)*




రైతులు పండించిన ధాన్యానికి న్యాయమైన మద్దతు ధర లభించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని మండల వ్యవసాయ అధికారి గణేష్ తెలిపారు.మంగళవారం ఆయన అర్వపల్లి మరియు బొల్లంపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు కనీస మద్దతు ధర పొందాలంటే ధాన్యం నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యం 5 శాతం మించకూడదని, తేమ శాతం 17 శాతం దాటకూడదని ఆయన వివరించారు. నాణ్యమైన ధాన్యం సమర్పించిన రైతులకు ప్రభుత్వం సమయానికి మద్దతు ధర చెల్లిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శోభారాణి, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రతిష్టను దెబ్బ తీసే తప్పుడు ప్రచారంపై కేసు నమోదు

*జాజిరెడ్డిగూడెం నవంబర్04 (ప్రభాత వార్త)*



రాత్రింబవళ్లు ప్రజల రక్షణలో అగ్రస్థాయిలో పనిచేస్తున్న పోలీసులపై ఉద్దేశపూర్వకంగా దెబ్బ తీసే తప్పుడు వీడియోలు మరియు ప్రచారం జరగ కూడదని సిఐ నాగేశ్వరరావు ప్రత్రిక ప్రకటన ద్వారా స్టేషన్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఎస్సైపై ఉద్దేశపూర్వకంగా వీడియో తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై కేసు నమోదుచేసి విచారణ ప్రారంభించామని తెలిపారు.ప్రజలు పోలీస్ సేవలను నేరుగా సద్వినియోగం చేసుకుని ఎటువంటి సమాచారం ప్రచారం చేయావల్సి వస్తే ముంద పై అధికారులకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకొంటామని తెలియజేశారు

## సూర్యాపేట కిడ్జీ స్కూల్‌లో అమెరికా తరహా హాలోవీన్ ఫెస్టివల్ సంబరాలు

*సూర్యాపేట టౌన్, నవంబర్ 04, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని విద్యానగర్ భూమిరెడ్డి హాస్పిటల్ సమీపంలో గల కిడ్జీ స్కూల్‌లో హాలోవీన్ పేస్ట్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. సాధారణంగా ఈ ఫెస్టివల్ అమెరికాలోనే జరుపుకునే సంప్రదాయం ఉన్నప్పటికీ, భారతదేశంలో తొలిసారిగా సూర్యాపేట కిడ్జీ స్కూల్‌లో ఈ వేడుకను అద్భుతంగా, ఆహ్లాదకరంగా నిర్వహించడం విశేషంచిన్నారులు వివిధ దేశాల సాంస్కృతిక ప్రతీకలను ప్రతిబింబించేలా పలు వేషధారణల్లో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భూతాల వేషాలు, కార్టూన్ పాత్రలు, పుష్పాలు, పండ్లు, జంతువులు, వీరభావాలు, దేశభక్తి ప్రతీకలతో పిల్లలు ప్రదర్శించిన సృజనాత్మకత అందరినీ ఆశ్చర్యపరిచింది. చిన్నారుల ఆత్మవిశ్వాసం, ఆనందం స్కూల్ ప్రాంగణాన్ని ఉత్సవ వాతావరణంగా మార్చింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ గండూరి కృపాకర్.స్కూల్ కరస్పాండెంట్ ఉజ్వల్, ప్రిన్సిపల్ నిత్య,ఉత్తేజ్, స్కూల్ ఇన్‌చార్జ్ కే.స్వప్న, టీచర్లు పరిపూర్ణ, అనూష, శిరీష, కార్తిక తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన మాజీ కౌన్సిలర్ గండూరి కృపాకర్ మాట్లాడుతూపిల్లలలో సృజనాత్మకత, ధైర్యం, ప్రపంచ సంస్కృతుల పట్ల అవగాహన పెంపొందించడానికి ఈ హాలోవీన్ ఫెస్టివల్ ఎంతో ఉపయోగకరం. అమెరికాలో మాత్రమే జరిగే ఈ వేడుకను మన సూర్యాపేటలో నిర్వహించడం మా గర్వకారణం" అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. రంగురంగుల వేషాలు, చిన్నారుల హావభావాలు, మధురమైన నవ్వులు స్కూల్ ప్రాంగణం మొత్తాన్ని ఆనందభరితంగా మార్చాయి.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*ఏపీఎం అశోక్‌తుంగతుర్తి, నవంబర్ 4, ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఏపీఎం అశోక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలో నీ కొత్తగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలన్నారు. ధాన్యం కాంట అయిన 72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు.రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ఏ గ్రేడ్ కు రూ.2,389, బీ గ్రేడ్ కు రూ.2,369 మద్దతు ధర పొందాలని సూచించారు. ఐకెపికేంద్రాల్లో రైతులకు అసౌకర్యం కలగకుండా తగిన వసతులు కల్పించడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనకొండ రమేష్ తిరుమలప్రగడ కిషన్ రావు, రైతులు చేపూరి రాములు,కాసర్ల రాములు,మట్టపల్లి లింగయ్య, జటంగి యాగయ్య, సైదులు, గణేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*నాగారం అక్టోబర్ 4 ప్రభతవార్త.*

ప్రజలు పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు కోరారు మంగళవారం మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కుటుంబంను వదిలి ప్రజల రక్షణ కొరకు ని త్యం పని చేసే పోలీస్ శాఖను అ గౌరవపరుస్తూ తప్పుడు సంకేతంగా సోషల్ మీడియాలో దురుద్దేశం గా పోస్టులు ఎవరైనా పెట్టినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అరవపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ విశ్రాంతి సమయంలో దురుద్దేశంగా కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో తప్పులు పోస్టులు పెట్టారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఎవరైనా సోషల్ మీడియాలో వార్తను ప్రచురితం చేసే సమయంలో అందులో దాగి ఉన్న నిజ నిజాలను తెలుసుకోని స్థానిక సంబంధించిన అధికారులను వివరాలను అడిగి పోస్టులు చేయాలని లేని పక్షంలో ఎంతటి వారైనను అపేక్షి ంచేది లేదని సూచించారు ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే కళాశాలలు పేరు గొప్ప చదువు సున్నా..

..ఫీజు రీ ఎంబెర్స్ కోసం విద్యార్థుల సంఖ్య పెంపు...

..కనపడని సౌకర్యాలు, అనర్హులతో బోధనలు

మిర్యాలగూడ. నవంబర్ 4 ప్రభాతవార్త

ప్రభుత్వం ఫీజు రీ ఎంబెర్స్ మెంట్ చెల్లించాలని డిమాండ్ చేస్తున్న ప్రైవేట్ కళాశాలల తీరు గురివింద తీరును తలపిస్తోంది. కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయిన నిర్వాహకులు పేరు గొప్ప చదువు సున్నా తీరుగా వ్యవహరిస్తున్నారు. పేక మేడాలాంటి బహుళ అంతస్తుల భవనాల్లో కళాశాలలు ఏర్పాటు చేసి ప్రభుత్వం చెల్లించే ఫీజు రీ ఎంబర్స్ మెంట్ కోసం తప్పుడు విధానాలకు తెర లేపారు. చదువు మానేసిన వారి ఆధార్ కార్డు లు అద్దెకు తెచ్చి వారి పేర్ల తో అడ్మిషన్ లు చూపించి ప్రభుత్వ సొమ్ము బొక్కేస్తున్నారు. ..మధ్యతరగతి ఆశలు ఆవిరి ఇదిలా ఉండగా పేద మధ్య తరగతి వర్గాల ప్రజలు తమ పిల్ల ల భవిష్యత్ కోసం ప్రభుత్వ కళాశాలలో సౌకర్యాలు ఉండవని విద్యా బోధన సరిగా జరగదని భావిస్తున్న పేద మధ్యతరగతి విద్యార్థులు ఫీజుల భారం భరిస్తు ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రైవేటు కళాశాలలో చేరుతుంటారు. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులో డ్రాప్ అవుట్ కాకుండా ఉన్నత విద్య అభ్యసించే విధంగా, మెరుగైన విద్యాబోధన అందించాలనే లక్ష్యంతో 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చింది. విద్యార్థుల ఫీజులను ఫీజు రియంబర్స్మెంట్ పేరిట ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఇదే అదనుగా ఫీజులు దండుకుంటున్న కళాశాల లు మాత్రం వారి భవిష్యత్ గాలికి వదిలి వేస్తున్నారు. ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని పక్కదారి పట్టించి ప్రైవేటు కళాశాల యాజమాన్యం ఆర్థిక మోసానికి పాల్పడుతున్నారు. కనీసం ఆట స్థలం ల్యాబ్ డిజిటల్ పరికరాలు కల్పించకపోగా అనర్హుల చే బోధన చేస్తున్నారు. రికార్డులో లేని విద్యార్థుల సంఖ్యను చూపిస్తూ ప్రతి ఏడాది ఫీజు రీయింబర్స్మెంట్ కాజేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ..నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు వ్యాపార పరంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు కళాశాలలో కొనసాగుతున్నాయి. విద్యాసంస్థలకు ఉండాల్సిన కనీస సౌకర్యాలు కూడా అమలు చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. విశాలమైన ఆటస్థలంతో కూడిన భవనాలు ఉండాలని నిబంధనలను ఎప్పటికీ షాపింగ్ కాంప్లెక్స్లలో కళాశాలలను నడుపుతున్నారు. అది కూడా కాంప్లెక్స్ లలో నాలుగు ఐదు అంతస్తులలలో తరగతి గదులు నిర్వహిస్తున్నారు. ఈ కళాశాలలకు కనీసం ల్యాబ్ సౌకర్యం కూడా లేవు. విద్యార్థులకు వృతి నైపుణ్యం పెంచే విధంగా అవసరమైన పరికరాలు కూడా అందుబాటులో లేవని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. తరగతి గదిలో ఉన్నప్పటికీ కనీస విద్యా బోధన జరగదని విద్యార్థినించే అధ్యాపకులే ఉండారని విద్యార్థులు పేర్కొంటున్నారు. రికార్డులో మాత్రమే విద్యార్థుల సంఖ్య ఉంటుందని ఏడాది కాలంలో కనీసం సరిగ్గా వారం రోజులు కూడా తరగతులు నిర్వహించారని, పరీక్షల సమయంలో టెస్ట్ పేపర్లు చదువుకోమని సూచిస్తారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ కోసం కళాశాలలు మూసివేత పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థలు పిలుపుమేరకు మిర్యాలగూడలో ప్రైవేటు విద్యాసంస్థలు కళాశాలలను మూసివేశారు. సోమవారం నుండి కళాశాలలు మూసివేస్తున్నట్టు ప్రకటించారు. తమకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సౌకర్యాలు లేని, విద్య బోధన జరగని కళాశాల యాజమాన్యం ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఆందోళన చేయడం ఆశ్చర్య కలిగిస్తుంది.

# వామ్మో ఇవి రహదారులేనా

నరకానికినకళ్ళుగా మారిన పల్లె రహదారులు

చోద్యం చూస్తున్న అధికారులు


బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న ప్రజలు

గుండాల ,నవంబరు 5 ప్రభాతవార్త

:గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి దయనీయంగా మారిపోయింది. మ గుండాల మండలంలోని వివిధ రోడ్లన్నీ కంకర తేలి మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ రోడ్ల మీది నుంచి నిత్యం బాధ్యత గల







ప్రజా ప్రతినిధులు ,మండల స్థాయి అధికారులు తిరుగుతున్న వాస్తవ నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు పంపించలేకపోతున్న తీరు పట్ల మండల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు . గుండాల వయా తుర్కలశాపురం మీదుగా వస్తా కొండూరు నుంచి దేవరుప్పుల వెళ్లే క్రాస్ రోడ్డు వరకు ,గుండాల మండల కేంద్రం నుంచి వయా గంగాపురం మీదిగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వరకు,గుండాల మండల కేంద్రం నుంచి వయా నూనెగూడెం మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్ వరకు, సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా వెల్మజాల మీదుగా కొమ్మాయిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు, సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మరిపడిగ మీదుగా జనగామ క్రాస్ రోడ్ వరకు, రామ్నార గ్రామం నుంచి వయా జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి మోత్కూర్ వెళ్లే రోడ్డు వరకు,జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి అంబాల వెళ్లే రోడ్డు, జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి వయా తుర్కలశాపురం మీదిగా పెద్ద పడిశాల వెళ్లే రోడ్డు ,అనంతారం నుంచి వయా వెల్మజాల మీదుగా సీతారాంపురం వచ్చే రోడ్డు అడుగు తీసి అడుగులు వేయలేని దుస్థితికి నెలకొనడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకుగురవుతున్నారు . మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రోడ్లు బురద పొలాన్ని తలపిస్తున్నాయి. ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే బిక్కుబిక్కుమంటూ సాహసం చేయాల్సిందే . వాహనాలు నడపడం కష్టమైతే వదిలి నడవాలన్నా కాలు జారిపడుతోంది. స్కూల్ పిల్లలు ప్రతీ రోజు ఈ గుంతల మధ్య నడవాల్సి వస్తోంది. ఏ రోజు ఎవరు పడిపోతారో భయం వేస్తోందని స్థానిక ప్రజానీకం ఆవేదన వ్యక్తం చేసింది. సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మరిపడగ మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్ వరకు వెళ్లే రోడ్డు మధ్యలో ఉన్నా లో లెవెల్ కాజ్ వే ఎప్పుడు కూలి ఏ ఉపద్రవం ముంచుకొస్తుం దోనని సమీప గ్రామీణ ప్రజలు తీవ్ర భయాందోళనల నడుమ కొట్టుమిట్టాడుతున్నారు .ఏ కొద్దిపాటి వరద నీరు వచ్చినా కాజ్ వేకు సమీపంలో గల రోడ్డు గండ్లు పడి రవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోతున్నాడంతో ఇరుగ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతున్నాయి.

# విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో తమ సత్తాను చాటాలి

విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గరగా ఉండాలిఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 4 ప్రభాతవార్త

చదువుతోపాటు అన్ని రంగాలలో తమ సత్తాను చాటాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోతెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, 69వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాసంస్థల సౌజన్యంతో రెండు రోజులపాటు నిర్వహించే మల్లఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడలను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే, వారికి ఎంత చేసినా తక్కువేనన్నారు.చదువులోనే కాదు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారు,విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గరగా ఉండాలన్నారు. క్రీడల్లో పాల్గొనే టట్లుగా తల్లిదండ్రులు కూడా విద్య, వైద్యం బాగున్నపుడే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. గ్రామాలలో మన చిన్ననాడు ప్రభుత్వ బడులు ఎలా ఉన్నాయో ఇప్పుడు కూడా అలాగే ఉన్నాయని, ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలపైన ఉందని, ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నా వంతుగాకోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద కొంతమేర ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని,ఇటీవల మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో రూ. 1.50 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. సమాజసేవలో ఉన్న గొప్ప వ్యక్తులు ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావాలని రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. మల్లఖంబ్ క్రీడను ప్రోత్సహిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎంఈఓ గురువారావు, ట్రినిటీ పాఠశాలల యాజమాన్యం కృష్ణారావు, ఉజ్జిని మంజుల తదితరులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 7 ఉమ్మడి జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

